మనసులో మాట
KANCHARLA
రాయలసీమ
చిత్తూరు | అన్నమయ్య | అనంతపురం
కర్నూలు | కడప | నెల్లూరు
బుధవారం 14 జూలై 2026 పేజీలు 16

## బద్వేలు ప్రజల కోసం...సర్ ప్రక్రియపై నిరంతర పర్యవేక్షణ

**బద్వేలు , మనసులో మాట, జూలై 14:**

బద్వేలు మున్సిపాలిటీలో కొనసాగుతున్న SIR ప్రక్రియ సరళిని మాజీ మున్సిపల్ చైర్మన్ మరియు మైదుకూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు,వాకమల్లరాజ గోపాల్ రెడ్డి పట్టణంలోని తొట్టి గారిపల్లె, ..మిగతా 2లో


02



## పేదలకు వారం
# లేబర్ ఇన్సూరెన్స్

- తెల్ల రేషన్ కార్డు వున్న వారు అర్హులు
- ఉద్యోగస్తులు అనర్హులు
- ఏడాదికి రూ 22 లు 5 సంరాలు ఒకేసారి చెల్లించాలి,
- కేవలం రూ 110 మాత్రమే.

**బాలాయపల్లి (మనుసులో మాట) :-**

పేదలకు లేబర్ ఇన్సూరెన్స్ ఎంతో భరోసాగా ఉంటుంది.18 ఏళ్ళ నుండి 55 ఏళ్ళు ఉన్న స్త్రీ,పురుషులు ఇన్సూరెన్స్ కు అర్హులు. లేబర్ ఇన్సూరెన్స్ కు ఒకసారి రూ110 చెల్లిస్తే 5 సంవత్సరాలు వరకు ఎటువంటి నగదు చెల్లించనక్కర్లేదు.ఒక సంవత్సరానికి రూ 22 అన్న మాట అవగాహన లేక కార్మికులు మాత్రమే వర్తిస్తుందని చాలా మంది అనుకుంటారు.తెల్ల రేషన్ కార్డు కలిగి వున్న ప్రతి కుటుంబం ఈ పథకానికి అర్హులే.ప్రభుత్వ ఉద్యోగులు తప్ప ఎలాంటి కూలీలైన, ఇతరులైన లేబర్ ఇన్సూరెన్స్ కు అర్హులు, రేషన్ కార్డు,ఆధార్ కార్డు జెరాక్స్ జతపరచి.దినితోపాటు చలన జతచేసి లేబర్ కార్యాలయం లో ఇవ్వాలి.

**అధికారులు నిర్లక్ష్యం.... నష్టపోతున్న పేదలు**

లేబర్ ఇన్సూరెన్స్ అంటే తెలియక గ్రామిణ ప్రాంతంలో ..మిగతా 13లో



## జిల్లాలో 99.95 శాతం ఓటరు వివరాల
# డిజిటలైజేషన్ పూర్తి..

- వంద శాతం పూర్తి చేయడమే లక్ష్యం – జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్..

**చిత్తూరు, జూలై14(మనసు లో మాట):**

జిల్లాలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమం వేగంగా కొనసాగుతోందని, ఓటరు వివరాల డిజిటలైజేషన్ ఇప్పటికే 99.95 శాతానికి చేరుకుందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ తెలిపారు.మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ సమావేశపు మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లాలో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై  సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ రోజు వరకు డిజిటలైజేషన్ ప్రక్రియను వంద శాతం పూర్తి చేయడమే లక్ష్యంగా అధికారులు కృషి చేస్తున్నారని తెలిపారు.జిల్లాలో మొత్తం 13,40,126 మంది ఓటర్లకు గాను 13,39,675 ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేయగా, 99.97 శాతం పంపిణీ పూర్తయిందన్నారు. ఇప్పటివరకు ..మిగతా09లో

## ఉపాధ్యాయుల సహనాన్ని పరీక్షించవద్దు


10


8

శ్రీ శ్రీ శ్రీ మానసా దేవి అమ్మవారికి
## ప్రత్యేక పూజలు

మనసులో మాట

# బద్వేలు ప్రజల కోసం...సర్ ప్రక్రియపై నిరంతర పర్యవేక్షణ

(మొదటి పేజీ తరువాయి )



కుమ్మరికొట్టాలు ,భావనారాయణ నగర్,గుంతపల్లి వార్డు సచివాలయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు BLO కు సూచించారు. అలాగే ఈ రోజుటికి ఎంత పర్సెంటేజీ జరిగిందని సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.అలాగే ఈ సర్ పక్రియ కార్యక్రమం ఈ రోజు జరుగుతుందని కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి మీ ఓటు ను త్వరగా BLO లచే డిజిటైజేసన్ చేయించుకోవాలని కోరారు. బి ఎల్ ఓ వాళ్ళకి ఏవైనా సందేహాలు ఉన్నచో ఉన్నతాధికారుల ద్వారా నివృత్తి చేసుకోవాలని తెలియజేసారు .ఓటు చాలా విలువైనదని ప్రతి పౌరుడు ఓటును కలిగి ఉండాలని తద్వారానే సమర్థవంతమైన ప్రజాస్వామ్యాన్ని కాపాడగలమని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ పుత్తా శ్రీరాములు ,మాజీ ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి ,రాష్ట్ర ప్రచార కమిటీ కార్యదర్శి గుర్రంపాటి రమణారెడ్డి, జిల్లా రైతు విభాగం కార్యదర్శి చెన్న కృష్ణారెడ్డి ,జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ రంగారెడ్డి , మురళీధర్ రెడ్డి ,బీసీ సెల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గోపాల్, బి ఎల్ ఏ లు ఓబులేష్, జయరాం రెడ్డి ,రామచంద్ర రెడ్డి ,వెంకటసుబ్బారెడ్డి, వీరనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జూలై 16న పొదలకూరు మండలంలో పల్లెవీక్షణ

- అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను స్వయంగా పరిశీలించనున్న జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల
- ఈనెల 17న (శుక్రవారం) ఉద్యోగుల ప్రత్యేక గ్రీవెన్స్



**నెల్లూరు జిల్లా బ్యూరో,జులై 14 (మనసులో మాట ):**

గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలును క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరించడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల చేపట్టిన "పల్లె వీక్షణం" కార్యక్రమం జూలై 16న పొదలకూరు మండలంలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరును కలెక్టర్ పరిశీలించనున్నారు. గ్రామ పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య కార్యక్రమాలు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేయనున్నారు. కలెక్టర్ ఈ నెల 16వ తేదీ (గురువారం)నిర్వహించాల్సిన ఉద్యోగుల ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని పల్లె వీక్షణ కార్యక్రమం కారణంగా 17వ తేదీ (శుక్రవారం) కు వాయిదావేశామని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని ఉద్యోగులందరూ గమనించి 17 వ తేదీన ఉదయం 11 గంటలకు తిక్కన ప్రాంగణం లో జరిగే ఉద్యోగుల ప్రత్యేక గ్రీవెన్స్ లో తమ సమస్యలను తెలియజేయవచ్చునన్నారు.

# ఆందోళనలో యువకుని ఆత్మహత్య

**నెల్లూరు జిల్లా బ్యూరో / మనుబోలు,జులై 14 (మనసులో మాట):**



మనుబోలు మండలంలో ఓ కేసులో నిందితుడిగా ఉన్న వ్యక్తి, పోలీసులు అదుపులోకి తీసుకెళ్లేందుకు వస్తున్నారనే సమాచారం తెలుసుకుని భయాందోళనకు గురై ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటన చోటు చేసుకుంది. అందిన వివరాల మేరకు, ఏడుకొండలు అనే వ్యక్తి ఓ కేసులో నిందితుడిగా ఉన్నాడు. పోలీసులు తనను తీసుకెళ్లేందుకు వస్తున్నారనే విషయం తెలిసిన వెంటనే తీవ్ర మనస్తాపానికి గురైన ఆయన కాలువ గట్టు వద్ద పురుగుమందు తాగినట్లు సమాచారం. ఇదే సమయంలో అక్కడికి చేరుకున్న పోలీసులు, ఆయన పురుగుమందు సేవించిన విషయాన్ని గుర్తించకుండా తీసుకువస్తుండగా మార్గమధ్యంలో ఆయన అపస్మారక స్థితికి చేరుకున్నారు. దీంతో వెంటనే గూడూరు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, పరీక్షించిన వైద్యులు అప్పటికే ఆయన మృతి చెందినట్లు నిర్ధారించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాతే స్పష్టత వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోస్టుమార్టం నివేదిక, దర్యాప్తు వివరాల ఆధారంగా ఘటనకు సంబంధించిన పూర్తి వాస్తవాలు వెలుగులోకి రానున్నాయి.

# రాపూరులో విషాదం తప్పింది



- తల్లి, ఇద్దరు చిన్నారులను కాపాడిన పోలీసులు

**నెల్లూరు, ప్రతినిధి, జూలై 14, మనసులో మాట:**

కుటుంబ కలహాల నేపథ్యంలో ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన ఓ తల్లి, ఆమె ఇద్దరు చిన్నారులను రాపూరు పోలీసులు సకాలంలో రక్షించి మూడు ప్రాణాలను కాపాడారు. మంగళవారం రాపూరు గ్రామంలోని అరుంధతి వాడకు చెందిన ఓ మహిళ తీవ్ర మనస్తాపంతో తన ఇద్దరు చిన్నారుల చేతులు కట్టి, వారితో కలిసి ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించింది. ఈ విషయం గమనించిన స్థానికులు వెంటనే డయల్ 112కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే రాపూరు ఎస్ఐ జె తిరుమలరావు, హెడ్ కానిస్టేబుల్ జగన్నాధం, ఎస్‌బీ పీసీ పెంచల ప్రసాద్ సంఘటన స్థలానికి చేరుకుని ఇంటి కిటికీ ద్వారా లోపలికి ప్రవేశించి తల్లి, ఇద్దరు చిన్నారులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. పోలీసుల వేగవంతమైన స్పందనతో పెను విషాదం తప్పింది. ఈ సందర్భంగా విధి నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించి మూడు ప్రాణాలను కాపాడిన రాపూరు పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ప్రత్యేకంగా అభినందించారు. ఎస్ఆర్ పురం ఘటనలోనూ ప్రాణం కాపాడిన పోలీసులు ఇటీవల ఎస్ఆర్ పురం మండలం బసినేనిపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి కుటుంబ సమస్యలతో మనస్తాపానికి గురై గడ్డి మందుతో ఆత్మహత్య చేసుకుంటానంటూ ఇంటి నుంచి వెళ్లిపోవడంతో, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు సెల్‌ఫోన్ లోకేషన్ ఆధారంగా దాసరపల్లి హైవే సమీపంలో గుర్తించి అతడిని కాపాడారు. గడ్డి మందును స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి కౌన్సెలింగ్ నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ ఘటనలో విధి నిర్వహణలో చురుకుదనం ప్రదర్శించిన పీసీ ప్రవీణ్ విజయ్, హెచ్‌జీ మల్లయ్యలను కూడా ఎస్పీ అభినందించారు. కుటుంబ కలహాలు లేదా వ్యక్తిగత సమస్యలతో ఎవరూ తీవ్ర నిర్ణయాలు తీసుకోకుండా అవగాహన కల్పించాలని, పోలీస్ పల్లె నిద్ర వంటి కార్యక్రమాల ద్వారా ప్రజలకు కౌన్సెలింగ్, మానసిక ధైర్యం అందించే చర్యలను మరింత విస్తృతంగా చేపట్టాలని జిల్లా ఎస్పీ అధికారులను ఆదేశించారు.

# వ్యవసాయ అధికారి శ్రీహరి హత్య కేసులో ప్రధాన నిందితుడు హరికృష్ణ ఆత్మహత్య





**తోటపల్లి గూడూరు జూలై 14 (మనసులో మాట )**

A1 నిందితుడుగా ఉన్న హరికృష్ణ కుటుంబం ఆత్మహత్య అభం శుభం తెలియని ఇద్దరు చిన్నారులు బలి నిందితుడు మృతునికి స్వయానా మేనల్లుడు కొద్దిరోజుల క్రితం జరిగిన బుచ్చి మండలానికి వ్యవసాయ అధికారి హత్య కేసులో ప్రధాన నిందితుడుగా ఉన్న కుడుముల హరికృష్ణ మంగళవారం సింగరాయకొండ రైల్వే స్టేషన్ సమీపంలో కుటుంబంతో కలిసి ఆత్మహత్య కు పాల్పడ్డాడు. వివరాల్లోకి వెళితే గత కొద్దిరోజుల క్రితం మండల వ్యవసాయ అధికారి శ్రీహరి హత్య జరిగిన నేపథ్యంలో తోటపల్లి గూడూరు మండలం వరిగొండ పంచాయతీ పరిధిలోని రాపూరువారికండ్రిగ కు చెందిన తన మేనల్లుడు కుడుముల హరికృష్ణ ఇద్దరు వ్యక్తులకు సుపారీ ఇచ్చి హత్య చేయించాడని పోలీసులు కేసు నమోదు చేసిన నేపథ్యంలో అజ్ఞాతం లోకి వెళ్లిన హరికృష్ణ మంగళవారం వేకువజామున తన భార్య ప్రణీత (29),పిల్లలు మోహాంబిక (5),కౌశిక్ కృష్ణ (3),లను తీసుకొని వెళ్లినట్లు చుట్టుపక్కల వారు ఇచ్చిన సమాచారం. అనంతరం సింగరాయకొండ రైల్వే స్టేషన్ సమీపంలో ఆత్మహత్య చేసుకున్నారు.ఈ హృదయ విధారక ఘటనకు స్థానికులను కలచివేసింది. సింగరాయకొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఓటర్ల జాబితా పరిశీలనకు ప్రజలు సహకరించాలి

- శ్రీకాళహస్తి ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి

**శ్రీకాళహస్తి,జూలై 14 (మనసులో మాట) :**



శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో సోమవారం ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీకాళహస్తి నియోజకవర్గంలో మొత్తం 2,00,493 మంది ఓటర్లు ఉండగా, ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (SIR) ప్రక్రియ ముగింపు దశకు చేరుకుందని, ఇప్పటివరకు 99.6 శాతం పరిశీలన పూర్తయిందని తెలిపారు. డ్రాఫ్ట్ రోల్ ప్రకారం మరణించినవారు, వలస వెళ్లినవారు, ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓట్లు ఉన్న డూప్లికేట్ కేటగిరీల కింద మొత్తం 33,156 మందిని గుర్తించామన్నారు. ఇందులో మరణించిన వారు 9,027 మంది, శాశ్వతంగా వలస వెళ్లిన వారు 14,552 మంది, డబల్ ఎంట్రీలు ఉన్నవారు 3,166 మంది, ముఖచిత్రాలు సరిగ్గా లేనివారు 43 మంది ఉన్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా శ్రీకాళహస్తి, రేణిగుంట పట్టణ ప్రాంతాలు కావడంతో మైగ్రేషన్ కారణంగా ఈ రెండు ప్రాంతాల నుంచే 21 వేల మందికి పైగా ఓటర్ల మార్పులు జరిగాయన్నారు. 2002 ఓటర్ల లిస్టుతో సరిపోల్చినప్పుడు 1,90,000 మంది ఓటర్ల వివరాలు నిర్ధారణ అయ్యాయని, మిగిలిన 23,500 మంది వివరాలు అక్షర దోషాలు లేదా ముఖచిత్రాలు సరిపోలకపోవడం వల్ల మ్యాపింగ్ కాలేదని వివరించారు. ఈ నెల 14వ తేదీ గడువు ముగిసిన తర్వాత ఈ 23,500 మందికి నోటీసులు జారీ చేస్తామని, వారు ప్రభుత్వం సూచించిన 11 రకాల గుర్తింపు పత్రాలలో ఏదో ఒకటి సమర్పిస్తే క్షేత్రస్థాయి సిబ్బంది పరిశీలించి, ఆన్‌లైన్‌లో ఫోటో అప్‌లోడ్ చేసి ఓటు హక్కును నిర్ధారిస్తారని స్పష్టం చేశారు. ఒకే కుటుంబానికి చెందిన సభ్యులు వేర్వేరు పోలింగ్ బూత్‌లలో ఉంటే, ఫామ్ నెంబర్ 8 ద్వారా దరఖాస్తు చేసుకుంటే వారం రోజుల్లో ఒకే బూత్ కిందికి మారుస్తామని తెలిపారు. మిగిలిన ఓటర్ల వివరాల పరిశీలనను 45 రోజుల్లో పూర్తి చేసి, సెప్టెంబర్ మాసంలో తుది ఓటర్ల జాబితాను విడుదల చేస్తామని, ఈ ప్రక్రియ విజయవంతం కావడానికి ప్రజలందరూ పూర్తిగా సహకరించాలని ఆర్డీవో కోరారు.

# నాగలగుబ్బ సమీపంలో ఎలుగుబంటి సంచారం.. గ్రామస్తుల్లో భయాందోళన



**ముదిగుబ్బ జూలై 14 :(మనసులో మాట)**

మండలం లోని నాగలగుబ్బ గ్రామ సమీపంలోని అడవి ప్రాంతంలో ఎలుగుబంటి సంచరిస్తున్నట్లు స్థానికులు తెలిపారు. ఇటీవల పలుమార్లు ఎలుగుబంటి కనిపించడంతో గ్రామస్తులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. వ్యవసాయ పనుల కోసం పొలాలకు వెళ్లే రైతులు, కూలీలు అప్రమత్తంగా ఉండాలని స్థానికులు సూచిస్తున్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో ఒంటరిగా వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నారు. అటవీ శాఖ అధికారులు వెంటనే స్పందించి ఎలుగుబంటి సంచారాన్ని గుర్తించి, గ్రామ ప్రజల భద్రత కోసం తగిన చర్యలు చేపట్టాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. గ్రామ పరిసర ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేసి, ప్రజలకు అవగాహన కల్పించాలని కోరుతున్నారు.

# వాహన తనిఖీల్లో ఐదు ఇసుక ట్రాక్టర్లు సీజ్



**శ్రీకాళహస్తి, జూలై 14 (మనసులో మాట) :**



శ్రీకాళహస్తి ఆర్డీవో దామోదర్ నాయుడు వాహన తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా ఇసుక రవాణా చేస్తు నిబంధనలు ఉల్లంఘించిన ఐదు ట్రాక్టర్లను సీజ్ చేసి రూ.65,000 టాక్స్, పెనాల్టీ విధించారు. ఈ సందర్భంగా ఆర్డీవో దామోదర్ నాయుడు మాట్లాడుతూ తనిఖీ చేసిన ట్రాక్టర్లలో కొన్ని వాహనాలకు రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (ఆర్సీ), టాక్స్, పర్మిట్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ వంటి తప్పనిసరి పత్రాలు లేకపోవడంతో పాటు, కొందరు డ్రైవర్లు చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండానే వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించామన్నారు. నిబంధనల లేని ఐదు ట్రాక్టర్లను సీజ్ చేసి రూ.65 వేల టాక్స్, పెనాల్టీ విధించినట్లు తెలిపారు. తనిఖీల సందర్భంగా పలువురు ట్రాక్టర్ యజమానులు వాహనాలపై సరైన రిజిస్ట్రేషన్ నంబర్లు ప్రదర్శించకుండా రోడ్లపై నడుపుతున్నట్లు కూడా అధికారులు గుర్తించడం జరిగిందన్నారు. అలాగే వ్యవసాయ అవసరాల కోసం నమోదు చేసిన ట్రాక్టర్లను వాణిజ్యపరంగా ఇసుక రవాణాకు వినియోగిస్తున్నట్లు వెల్లడించారు. వ్యవసాయ ట్రాక్టర్లను బాడుగకు లేదా వాణిజ్యపరంగా ఇసుక రవాణాకు వినియోగించాలి అంటే తప్పనిసరిగా సంబంధిత నిబంధనల ప్రకారం ఎల్లో బోర్డు వాణిజ్య వాహనంగా కన్వర్షన్ చేయించుకుని, అవసరమైన టాక్స్, పర్మిట్, ఫిట్‌నెస్ తదితర అనుమతులు పొందిన తర్వాతే వినియోగించాలని స్పష్టం చేశారు. నిబంధనలను ఉల్లంఘిస్తూ వాహనాలు నడిపితే భవిష్యత్తులో కూడా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ట్రాక్టర్ యజమానులు తమ వాహనాలకు సంబంధించిన అన్ని చట్టబద్ధ పత్రాలను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవడంతో పాటు, చెల్లుబాటు అయ్యే లైసెన్స్ కలిగిన డ్రైవర్లతోనే వాహనాలను నడపాలని సూచించారు. నిబంధనలు పాటించడం ద్వారా జరిమానాలు, వాహనాల సీజ్ వంటి చర్యలను నివారించవచ్చని తెలిపారు.

# క్వారీ గుంతలో గల్లంతయిన యువకుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**వరదయ్యపాలెం జూలై14 (మనసులో మాట)**

వరదయ్య పాలెం మండలం లోని మరదవాడ గ్రామం సమీపంలో ఉన్న క్వారీ గుంతలో ఆదివారం ఈతకు వెళ్లిన బుచ్చినాయుడు కండ్రిగ నెలవాయి గ్రామం యువకుడు సుకుమార్ ఆదివారం గల్లంతు అవ్వడంతో పోలీసులు మూడు రోజులుగా శ్రమిస్తున్నారు అక్కడ ఏమి జరుగుతుంది అని సోమవారం నుండి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు , జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు మాట్లాడి ఎప్పటికప్పుడు వివరాలు తెలియజేస్తూ అలాగే పుత్తూరు డీఎస్పీ రవి తగు సూచనలు సత్యవేడు సీఐ, బుచ్చినాయుడు కండ్రిగ సీఐ, వరదయ్య పాలెం, బుచ్చినాయుడు కండ్రిగ ఎస్సై, తహసీల్దార్ లతో మాట్లాడుతూ నిరంతరం ఆ కుటుంబ శోకం తీర్చాలని క్వారీ వద్దకు చేరుకొని పర్యవేక్షించి అవసరం అయితే గజ ఈత గాళ్లని తమిళనాడు నుండి అయిన పిలిపించి సుకుమార్ తల్లిదండ్రుల శోకం కాస్త అయిన తగ్గించాలని అధికారులకు సూచించారు..అలాగే సుకుమార్ కుటుంబ సభ్యులకు ప్రభుత్వ యంత్రాంగం మొత్తం కష్టపడుతుంది ఎలాగైనా బిడ్డను వెలికి తీస్తారని తెలుపుతూ ధైర్యంగా ఉండాలని ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని తల్లి దండ్రులకు, కుటుంబ సభ్యులకు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు బుచ్చినాయుడు కండ్రిగ టీడీపీ మాజీ మండల అధ్యక్షుడు సుధాకర్ నాయుడు, కన్నయ్య నాయుడు ,రామనాథ్ వరదయ్య పాలెం మండలం సింగిల్ విండో చైర్మన్ నంద కిషోర్ రెడ్డి, కరుణాకర్ నాయుడు,ఎస్సి సెల్ అంబూరు బాల సుబ్రహ్మణ్యం, యువరాజ్,కోటి,బీజేపీ మండల అధ్యక్షుడు దిల్లీప్ రాయల్, సిద్దలయ్య, జనసేన శ్రీధర్, పిచ్చాటూరు టీడీపీ మాజీ మండల అధ్యక్షుడు ఇలంగోవన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు....

# వ్యవసాయ అధికారి శ్రీహరి హత్యకేసులో బిగ్ ట్విస్ట్..

- నిదితుడు హరికృష్ణ భార్య, ఇద్దరు చిన్నారులతో రైలు కిందపడి మృతి





**నెల్లూరు, ప్రతినిధి, జూలై 14, మనసులో మాట:**

బుచ్చిరెడ్డిపాలెం మండల వ్యవసాయ అధికారి శ్రీహరి హత్యకేసులో మరో సంచలన పరిణామం చోటుచేసుకుంది. శ్రీహరి హత్య కేసులో ప్రధాన నిందితుడిగా పోలీసులు పేర్కొన్న కుడుముల హరికృష్ణ, తన భార్య, ఇద్దరు చిన్నారులతో కలిసి మంగళవారం ప్రకాశం జిల్లా సింగరాయకొండ రైల్వే స్టేషన్ సమీపంలో గూడ్స్ రైలు కింద పడి మృతి చెందిన ఘటన కలకలం రేపింది. ఈ కేసులో ఇటీవలే శ్రీహరి హత్యకేసు దర్యాప్తు నేపథ్యంలో 23 మంది పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ బదిలీలు, చేయడం జరిగింది. ఆ తర్వాత ఈ విషాద ఘటన చోటుచేసుకోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ రెండు ఘటనలకు ఏమైనా సంబంధం ఉందా, కుటుంబం ఈ తీవ్ర నిర్ణయం ఎందుకు తీసుకుంది, ఆత్మహత్యకు దారితీసిన పరిస్థితులు ఏమిటి అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు, దర్యాప్తులో వెలుగులోకి వచ్చే అంశాల ఆధారంగా మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ప్రస్తుతం కేసు పై పోలీస్ అధికారులు దర్యాప్తు కొనసాగుతోంది.

# మంత్రి నారా లోకేష్‌ను కలిసిన సుబ్బయ్య, ఉమ్మడి జిల్లాల గిరిజన సమస్యలపై వినతి



**శ్రీకాళహస్తి, జూలై 14 (మనసులో మాట) :**

ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో సోమవారం సాయంత్రం రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, రియల్ టైమ్ గవర్నెన్స్, ఉన్నత విద్య శాఖ మంత్రి నారా లోకేష్ ను గిరిజన సలహా మండలి సభ్యులు సుబ్బయ్య మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా చిత్తూరు, తిరుపతి ఉమ్మడి జిల్లాల్లో గిరిజనులు ఎదుర్కొంటున్న పలు ప్రధాన సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో రహదారులు, తాగునీటి సౌకర్యం, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు, సంక్షేమ పథకాల అమలు, భూ సమస్యలు, మౌలిక వసతుల కల్పన వంటి అంశాలపై మంత్రితో సుదీర్ఘంగా చర్చించినట్లు ఆయన తెలిపారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రాధాన్యతగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని వారు కోరారు. సమస్యలను ఓపికగా విన్న మంత్రి నారా లోకేష్, సంబంధిత అంశాలను పరిశీలించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు సాధ్యమైన మేరకు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. ఈ సమావేశం గిరిజన ప్రాంతాల అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించి కీలకంగా మారుతుందని ప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# భారతదేశంలో ఎన్డీఏ ప్రభుత్వం అన్ని విధాల విఫలమయింది



- పేపర్ లీకేజీలు, రామ మందిరం స్కామ్ లు తప్ప అభివృద్ధి శూన్యం
- 2029 ఎన్నికలలో కేంద్రంలో ఇటు రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే
- తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలగురువం బాబు



**సూళ్లూరుపేట, జూలై 14 (మనసులో మాట):**

ప్రపంచంలో అన్ని దేశాలు అభివృద్ధి దిశగా దూసుకుపోతుంటే భారతదేశంలో మాత్రం ఆర్థిక విధ్వంసం, నీట్ పేపర్ లీకులు, రామ మందిరం కుంభకోణాలతో ఆర్థిక విధ్వంసం జరుగుతుందనే విషయం సామాన్య ప్రజల వరకు అర్థమవుతుందని, ఎన్డీఏ ప్రభుత్వాలు లేని రాష్ట్రాలపై కక్ష సాధింపు చర్యలపై రాహుల్ గాంధీ ఎండగడుతూ ముందుకు వెళ్తున్నారని తెలిపారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులు బాలగురువం బాబు, సూళ్లూరుపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మావుడూరు వెంకటా చలపతి ఆధ్వర్యంలో సూళ్లూరుపేట ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ భారతదేశంలో ప్రతి ఒక్క పౌరుడు గళం విప్పాలని లేదంటే మన పిల్లల భవిష్యత్తు అంధకారంలోకి వెళుతుందని తెలిపారు. విద్యా విధానంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన అనేక చట్టాల వల్ల మన పిల్లలు భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని తెలిపారు. విద్యార్థులు చనిపోతే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించవా అని ఎద్దేవా చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేసిన పనితీరు వల్ల ప్రాథమిక పాఠశాలలు, జిల్లా పరిషత్ హై స్కూల్ లు నిర్వీర్యం అయిపోయాయని తెలిపారు. విద్యా విధానంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యం స్పష్టంగా కనబడుతుందని అధ్యక్షులు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సర్(SIR) ఓటర్ల డిజిటలైజేషన్ వల్ల ప్రజలలో తిరుగుబాటు మొదలవుతుందని తెలిపారు. సూళ్లూరుపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మావుడూరు వెంకటాచలపతి మాట్లాడుతూ 2029 లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవ్వడం ఖాయమని కచ్చితంగా ఎర్రకోటపై జెండా ఎగరవేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట నియోజకవర్గం లోని మండల అధ్యక్షులు టౌన్ ప్రెసిడెంట్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం పెండింగ్ బకాయిలు చెల్లింపు, ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు

- వైసీపీ పాలనలో వేల కోట్లు బకాయిలు
- వైసీపీ హయాంలో గుండు కొట్టించుకోని వెంకట్రామిరెడ్డి..
- ఇప్పుడు రాజకీయ గుండు డ్రామాలు...
- బీద రవిచంద్ర యాదవ్



**నెల్లూరు, ప్రతినిధి, జూలై 14, మనసులో మాట:**

కూటమి ప్రభుత్వం ఉద్యోగులను వేధిస్తోందంటూ వెంకట్రామిరెడ్డి చేస్తున్న గుండు నిరసన పూర్తిగా రాజకీయ డ్రామా అని ఎమ్మెల్సీ, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు బీద రవిచంద్ర యాదవ్ విమర్శించారు. వైసీపీ పాలనలో ఉద్యోగులకు హామీలు అమలు కాకపోయినా, జీతాలు సకాలంలో చెల్లించక వేల కోట్ల బకాయిలు పేరుకుపోయినా ఉద్యోగ సంఘ నేతగా ఉన్న వెంకట్రామిరెడ్డి ఒక్కరోజైనా గుండు కొట్టించుకోలేదని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉద్యోగుల పెండింగ్ బకాయిల చెల్లింపు, ప్రతి నెల ఒకటో తేదీన జీతాల చెల్లింపు, 10,715 మంది సీపీఎస్ ఉద్యోగులకు ఓపీఎస్‌లోకి మారే అవకాశం కల్పించడం వంటి కీలక నిర్ణయాలు తీసుకుందని తెలిపారు. ఉద్యోగులకు మేలు జరుగుతుండటాన్ని ఓర్వలేకే వెంకట్రామిరెడ్డి ప్రభుత్వంపై విషప్రచారం చేస్తూ గుండు డ్రామా ఆడుతున్నారని బీద రవిచంద్ర ఆరోపించారు. వైసీపీ హయాంలో ఉద్యోగుల హక్కులు కాలరాయ బడినప్పుడు మౌనం పాటించిన ఆయనకు ఇప్పుడు కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదని స్పష్టం చేశారు.

## ఎమ్మెల్యేను ఆహ్వానించిన రాజీవనగర్ కాలనీ వాసులు

**పలమనేరు జూలై 14(మనసులో మాట) :**



పలమనేరు మండలం మొరం పంచాయతీ రాజీవ్ నగర్ కాలనీలో జరగనున్న గంగమ్మ జాతరకు విచ్చేయాలని శాసన సభ్యులు అమరనాథ రెడ్డిని కాలనీవాసులు మంగళవారం కలిసి ఆహ్వానించారు. పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఆయన్ను మర్యాద పూర్వకంగా కలిసి దుస్సాలువ కప్పి సన్మానించి ఆహ్వానం పలికారు. ఈ నెల 16న గురువారం రాత్రి అమ్మ వారి శిరస్సు మెరవణి, 17న జాతర, 18న జలది కార్యక్రమాలు ఉంటాయని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో బయప్పగారిపల్లి సింగిల్ విండో చైర్మన్ వెంకట మునిరెడ్డి, మొరం పంచాయతీ టీడీపీ నాయకులు అనిల్ ,సురేష్ బాబు, చిన్నదొరై, రాహుల్, శీనా, శరవణ, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరులో వైసీపీ రౌండ్ టేబుల్ సమావేశం రాజకీయ నిరుద్యోగుల సభ

- రాయలసీమ అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధం
- రాయలసీమకు నీటి వనరులు అందించడంలో టీడీపీ పాత్ర
- వైసీపీ పాలనలో రాయలసీమలో 102 ప్రాజెక్టులు రద్దు
- ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



**నెల్లూరు/మంగళగిరి, జూలై 14, మనసులో మాట:**

రాయలసీమ అభివృద్ధి, సాగునీటి ప్రాజెక్టులపై బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని, వైసీపీ నేతలు కూడా తాము చేసిన పనులను వివరించే ధైర్యంతో చర్చకు రావాలని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సవాల్ విసిరారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై 2020లోనే ఎన్జీటీ స్టే విధించబడిందని, అధికారంలో ఐదేళ్లు ఉన్న వైసీపీ ఆ స్టేను ఎత్తివేయించలేకపోయి ఇప్పుడు సమావేశాలు నిర్వహించడం రాజకీయ డ్రామా మాత్రమేనని విమర్శించారు. నెల్లూరులో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని నిర్వహించిన రాజకీయ నిరుద్యోగుల సభేనని వ్యాఖ్యానించారు. వైసీపీ ప్రభుత్వం 2019, 24 మధ్య రాయలసీమ అభివృద్ధికి కేవలం రూ.2 వేల కోట్లే ఖర్చు చేసిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 24 నెలల్లోనే రూ.12,484 కోట్ల పనులు చేపట్టి, మరో రూ.10 వేల కోట్లకు పైగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు తెలిపారు. తెలుగుగంగ, హంద్రీనీవా, గాలేరు, నగరి వంటి కీలక సాగునీటి ప్రాజెక్టులు టీడీపీ హయాంలోనే రూపుదిద్దుకున్నాయని, రాయలసీమకు నీటి వనరులు అందించడంలో టీడీపీ పాత్ర కీలకమని పేర్కొన్నారు. హంద్రీనీవా సామర్థ్యాన్ని 1,700 క్యూసెక్కుల నుంచి 3,500 క్యూసెక్కులకు పెంచడంతో పాటు రెండో దశ పనులకు కూడా నిధులు కేటాయించినట్లు చెప్పారు. జీఓ నెం 365 పేరుతో రాయలసీమలో 102 ప్రాజెక్టులను జగన్ ప్రభుత్వం రద్దు చేసిందని, దానికి వైసీపీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇరిగేషన్, వ్యవసాయం, ఆర్ అండ్ బీ శాఖలను వైసీపీ నిర్వీర్యం చేసిందని, బడ్జెట్‌లో కేటాయించిన నిధుల్లో 40 శాతం కూడా ఖర్చు చేయలేదని ఆరోపించారు. పోలవరం, వెలిగొండ వంటి ప్రాజెక్టులను వైసీపీ నిర్లక్ష్యం చేసిందని, వెలిగొండ టన్నెల్ పనులు పూర్తి కాకుండానే ప్రారంభించారని విమర్శించారు. ప్రస్తుతం రూ.35,313 కోట్లతో 36 సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశారని తెలిపారు. సోమశిల, కండలేరు జలాశయాల నిర్మాణం టీడీపీ ప్రభుత్వ ఘనతేనని, నెల్లూరులో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించే ముందు వైసీపీ నేతలు తాడేపల్లి ప్యాలెస్‌లో ఆత్మపరిశీలన చేసుకోవాలని ఎద్దేవా చేశారు. ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే రాజకీయాలకు బదులుగా ప్రభుత్వానికి నిర్మాణాత్మక సూచనలు చేయాలని, రాయలసీమ హక్కుల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సూచించారు.

# టీసీఎల్ వద్దే బస్సులు ఆగిపోవడంతో గ్రామస్తులు, విద్యార్థుల ఇబ్బందులు

- మర్రిమంద వరకు బస్సులు పొడిగించాలని డిపో మేనేజర్‌కు వినతి



**ఏర్పేడు, జూలై 14 (మనసులో మాట) :**

తిరుపతి నుంచి మడిబాక, చెల్లూరు, కందాడ, ముసలిపేడు, ఏర్పేడు, శ్రీకాళహస్తి వెళ్లే ఆర్టీసీ బస్సులు ప్రస్తుతం పాపానాయుడుపేట-మర్రిమంద రహదారిపై మరమ్మతు పనులు జరుగుతున్న నేపథ్యంలో టీసీఎల్ మార్గం మీదుగా మళ్లించబడ్డాయి. అయితే ఈ బస్సులను టీసీఎల్ సర్కిల్ వరకు మాత్రమే నడపడంతో గ్రామస్తులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. టీసీఎల్ సర్కిల్ నుంచి మర్రిమంద వరకు సుమారు మూడు కిలోమీటర్ల దూరం ఉండటంతో విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, వృద్ధులు ప్రతిరోజూ నడుచుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. అక్కడి నుంచి ప్రైవేట్ వాహనాల కోసం వేచి చూడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తిరుపతి డిపో మేనేజర్ స్పందించి, ప్రస్తుతం టీసీఎల్ వరకు మాత్రమే నడుస్తున్న బస్సులను కనీసం మర్రిమంద వరకు పొడిగించాలని వికృతమాల జనసేన నాయకుడు పూల శివశంకర్, గ్రామస్తులు, విద్యార్థులు విజ్ఞప్తి చేశారు. రోడ్డు పనులు పూర్తయ్యే వరకు తాత్కాలికంగా ఈ సౌకర్యం కల్పిస్తే ప్రజల ఇబ్బందులు చాలా వరకు తగ్గుతాయని వారు తెలిపారు.

# ఫ్యాప్టో ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా



**తిరుపతి బ్యూరో, జులై 14 (మనసులో మాట) :**

తిరుపతి జిల్లా ఫ్యాప్టో ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా కలెక్టరేట్ వద్ద పికెటింగ్ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఫ్యాప్టో చైర్మన్ ఎస్. సురేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి పరిశీలకుడుగా రాష్ట్ర ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ ఎస్. చిరంజీవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12వ పిఆర్సి కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని, ఆలస్యం అయ్యే పక్షంలో 30% మధ్యంతరభృతి ప్రకటించాలని, పెండింగ్ ఉన్న 5 డిఏలను వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెండింగ్ లో ఉన్న 20 వేల కోట్ల ఆర్థిక బకాయిలను విడుదల చేయాలని. 2025లో బదిలీ కబడి రిలీవ్ కాని వారిని వెంటనే రిలీవ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి పాల్గొని ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని, ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలు చేయాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర బిటీఏ ట్రెజరర్ రఘునాథ చక్రవర్తి మాట్లాడుతూ జీవో నెంబర్ 342 అనుసరించి ఎస్సి, ఎస్టీలకు నిబంధన లేకుండా స్టడీ లీవ్లను వినియోగించే విధంగా చూడాలి అని తెలిపారు. తదితర అనేక డిమాండ్లను ప్రస్తావించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో చైర్మన్ సురేష్, నాయకులు దండు రామచంద్రయ్య, రవీంద్ర, మునికృష్ణమనాయుడు, సుధాకర్, వెంకటముని, మురళీకృష్ణ, ముత్యాల రెడ్డి, లక్ష్మయ్య, మురళి, జయచంద్ర, నరేంద్ర, మధు సెక్రెటరీ జనరల్ దక్కిలి సిద్దయ్య పాల్గొన్నారు. వందల మంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారు.

# బ్రహ్మ దేవం లో పొలం పిలుస్తోంది



**ముత్తుకూరు. జూలై.14(మనసులో మాట):**

పొలం పిలుస్తుంది కార్యక్రమం బ్రహ్మదేవం,గోవిందరెడ్డి పాలెం గ్రామంలో మంగళవారం నిర్వహించినట్టు మండల వ్యవసాయ అధికారి జోష్నారాణి తెలిపారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా వరి పొలాలను పరిశీలించడం వరి పంట పొలాలను పరిశీలించడం జరిగిందన్నారు. తమ పరిశీలనలో వరిలో నల్లి బెడద ఎక్కువగా ఉండడం గమనించడం జరిగిందన్నారు. అధిక ఉష్ణోగ్రతలు ఉన్నప్పుడు,నత్రజని ఎరువులు అధికంగా వాడినప్పుడు నల్లి ఉధృతి పెరుగుతుంది కాబట్టి వాటిని నియంత్రించాల్సిన అవసరం ఉందన్నారు. ఆకుల అడుగు భాగంలో చిన్న తెల్లటి మచ్చలు ఏర్పడి క్రమంగా బూడిద రంగులోకి మారుతాయని ,దూరం నుండి చూస్తే పొలం అంత ఎండిపోయినట్టు కనిపిస్తుందన్నారు. దీని నివారణకు ప్రొఫెనోపాస్ అనే మందును లీటర్ నీటికి రెండు మిల్లి గ్రాముల చొప్పున 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేసుకోవాలని లేదా స్పైరో మెసిఫెన్ అనేటువంటి మందును ఒక లీటర్ నీటికి 1 మీ.లీ.చొప్పున పిచికారి చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో రైతు సోదరులు , విలేజ్ అగ్రికల్చరల్ అసిస్టెంట్ విజయ పాల్గొనడం జరిగింది.

# వైభవంగా శివాల పల్లి శ్రీ వీర భద్ర లక్ష్మీ నరసింహ స్వామి అమావాస్య పూజలు



**చెన్నూరు, మనసులో మాట ,జూలై ,14,**

చెన్నూరు మండలం శివాల పల్లి లో జింకల వంక ప్రక్కన వెలసిన శ్రీ వీర భద్ర లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయం నందు ఈ జ్యేష్ఠ బహుళ అమావాస్య మంగళవారం ఉదయం 7:00 గంటలకు స్వామి వారికి పంచామృత పంచాభిషేకము పూజలు వైభవంగా నిర్వహించారు, శ్రీ వీర భద్ర లక్ష్మీ నరసింహ స్వామి వారికి అభిషేక పూజలు ఉభయ దాతలు కీర్తిశేషులు చెన్నూరు మండలం బలిసింగాయపల్లి గ్రామానికి చెందిన దాదిరెడ్డి సుబ్బారెడ్డి గారి జ్ఞాపకార్థం వారి సతీమణి దాదిరెడ్డి భాగ్యమ్మ వారి కుమారుడు దాదిరెడ్డి సుధీర్ రెడ్డి వీరి సతీమణి దాదిరెడ్డి మధు మాలిక వీరి కుమారైలు దాదిరెడ్డి వేదాన్విక ,దాదిరెడ్డి దార్విక మరియు వారి కుటుంబ సభ్యులు తో పాటు కొండపేట గ్రామానికి చెందిన తమటం నాగిరెడ్డి పత్ని తిరుపతమ్మ కడప నగరానికి చెందిన మోహన ఆచార్య శివాలపల్లె గ్రామానికి చెందిన ఆదిమూలం పెద్ద పుల్లయ్య గన్నేపల్లి గ్రామానికి చెందిన వెంకటసుబ్బయ్య పలువురు చే ఆలయం ప్రధాన అర్చక పురోహితులు శ్రీ కిరణ్ కుమార్ శర్మ వేద మంత్రోజ్వాలాల మధ్య స్వామివారికి అభిషేక పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమాన్ని ఆలయ వ్యవస్థాపకులు శ్రీ పొట్టి పాటి ప్రతాప్ రెడ్డి ఏర్పాటు చేయగా ముందుగా వినాయకునికి అభిషేక పూజలు వస్త్ర పూల అలంకరణ నిర్వహించారు, అనంతరం శ్రీ వీరభద్ర లక్ష్మీ నరసింహ స్వామికి అభిషేక పూజలు నిర్వహించారు, వస్త్ర పూల అలంకరణ నిర్వహించారు ,పూజలు అనంతరం ఆలయ ప్రధాన అర్చక పురోహితులు శ్రీ కిరణ్ కుమార్ శర్మ దాదిరెడ్డి భాగ్యమ్మకు స్వామివారి తరఫున పూలు పండ్లు తీర్థప్రసాదాలు అందించారు, భక్తులకు తీర్థప్రసాదాలు ఆలయం తరఫున ఆలయ వ్యవస్థాపకులు పి ప్రతాప్ రెడ్డి తీర్థ ప్రసాదాలు అందజేశారు, ఈజేష్టబహుళ అమావాస్యం మంగళవారం కావడంతో స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు, సమీప ప్రాంతాల గ్రామాల ప్రజలు రైతులు దర్శించుకున్న వారిలో ఉన్నారు

# అప్పరాచెరువు పాఠశాలలో పరిశీలన

- మందుబాబులకు బీజేపీ నేతల హెచ్చరిక
- పాఠశాల ఆవరణను శుభ్రం చేసిన నాయకులు
- ఇకపై మద్యం సేవించినా, క్రికెట్ ఆడినా కఠిన చర్యలే



**బత్తలపల్లి, జూలై 14 (మనసులో మాట)**

బత్తలపల్లి మండలంలోని అప్పరాచెరువు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణ మందుబాబులకు అడ్డాగా మారిందంటూ ఇటీవల మనసులో మాట దినపత్రికలో ప్రచురితమైన కథనం స్థానికంగా చర్చనీయాంశమైంది. ఈ నేపథ్యంలో బీజేపీ బత్తలపల్లి మండల అధ్యక్షుడు ఆకులేటి భాస్కర్, మండల కార్యదర్శి ముసుగు రామచంద్ర పాఠశాలను సందర్శించి పరిస్థితిని పరిశీలించారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులతో మాట్లాడిన బీజేపీ నాయకులు సమస్యలపై ఆరా తీశారు. ప్రతిరోజూ పాఠశాల ముగిసిన అనంతరం గ్రామానికి చెందిన కొందరు యువకులు పాఠశాల ఆవరణలోకి ప్రవేశించి మద్యం సేవిస్తున్నారని, అనంతరం మద్యం సీసాలు, ప్లాస్టిక్ గ్లాసులు, కుర్కురే ప్యాకెట్లు తదితర చెత్తను అక్కడే వదిలివెళ్తుండటంతో మరుసటి రోజు విద్యార్థులు అసౌకర్యానికి గురవుతున్నారని ఉపాధ్యాయులు వివరించినట్లు తెలిపారు.పాఠశాల ఆవరణలో పేరుకుపోయిన మద్యం సీసాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు, ఇతర చెత్తను బీజేపీ నాయకులు, స్థానిక కార్యకర్తలతో కలిసి పూర్తిగా తొలగించి పరిశుభ్రం చేశారు. ఇకపై ఎవరైనా పాఠశాల ఆవరణలో మద్యం సేవించినా, క్రికెట్ లేదా ఇతర ఆటలు ఆడి పాఠశాల ఆస్తులకు నష్టం కలిగించినా, వారి వివరాలను పోలీసులకు అందజేసి కఠిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. పాఠశాల ఆవరణలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గ్రామస్తులు, యువత బాధ్యతాయుతంగా వ్యవహరించి విద్యాసంస్థలను పరిరక్షించాలని వారు పిలుపునిచ్చారు. స్థానికులు కూడా పాఠశాల భద్రత కోసం అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# తొట్టంబేడు గ్రంథాలయం ఆకస్మిక తనిఖీ చేసిన సంస్థ చైర్మన్ డా. రెడ్డివారి గురవారెడ్డి

**తొట్టంబేడు, జూలై 14 (మనసులో మాట) :**



ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా. రెడ్డివారి గురవారెడ్డి మంగళవారం తొట్టంబేడు శాఖ గ్రంథాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ రికార్డులను పరిశీలించి, పాఠకులు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు అందుబాటులో ఉన్న పుస్తకాల వివరాలను గ్రంథాలయ అధికారి హరికృష్ణను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రూ.28 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రంథాలయ భవనాన్ని పరిశీలించిన ఆయన, త్వరలోనే భవనాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా డా. గురవారెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో గ్రంథాలయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. తొట్టంబేడు శాఖ గ్రంథాలయంలో ప్రస్తుతం సుమారు 5,500 పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని, ముఖ్యంగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పాత భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో దాని స్థానంలో రూ.28 లక్షలతో ఆధునిక సౌకర్యాలతో నూతన భవనాన్ని నిర్మించామని తెలిపారు. త్వరలో ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే సమక్షంలో ప్రారంభోత్సవం నిర్వహించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. గ్రంథాలయాలను సరస్వతి నిలయాలుగా, విజ్ఞాన భాండాగారాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో జిల్లా కేంద్ర గ్రంథాలయానికి రూ.3.10 కోట్లతో నూతన భవనం నిర్మాణం కొనసాగుతోందని, వరదయ్యపాలెంలో రూ.28 లక్షలతో నిర్మిస్తున్న గ్రంథాలయం కూడా త్వరలో పూర్తికానుందని తెలిపారు. అలాగే ముత్యాలరెడ్డిపల్లి, వడమాలపేట, ఏర్పేడు, యాదమరి, చంద్రగిరి తదితర ప్రాంతాల్లో గ్రంథాలయ భవనాల మరమ్మతులకు అంచనాలు సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. డిజిటలైజేషన్ దిశగా తిరుపతి, మదనపల్లి, పలమనేరు గ్రంథాలయాలను డిజిటల్ లైబ్రరీలుగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయని, అవసరమైన అనుమతులు కూడా లభించాయని వెల్లడించారు. అలాగే సీఎస్ఆర్ నిధులతో శ్రీకాళహస్తి ప్రథమ శ్రేణి గ్రంథాలయం, సత్యవేడు గ్రంథాలయాలను డిజిటలైజ్ చేసేందుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన ఆరు నెలల్లో ఉమ్మడి జిల్లాలో సుమారు 45 గ్రంథాలయాలను సందర్శించి, పాఠకులు, పోటీ పరీక్షల అభ్యర్థులతో సమావేశమై వారి అవసరాలను తెలుసుకుని ప్రభుత్వానికి నివేదికలు పంపుతున్నట్లు చెప్పారు. పోటీ పరీక్షల విద్యార్థుల కోసం రూ.10 లక్షలతో పుస్తకాల కొనుగోలుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని, మరో రూ.10 లక్షలతో అదనపు పుస్తకాల కొనుగోలుకు ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు.గ్రంథాలయాలను ప్రజలు, విద్యార్థులు ఎక్కువగా వినియోగించుకోవాలని, పుస్తక పఠనం ద్వారా విజ్ఞానం, మేధాశక్తి పెంపొందించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో మామిడి పంట పండించిన ప్రతి రైతు వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్..

**చిత్తూరు, జూలై 14(మనసులో మాట):**



జిల్లాలో మామిడి పంట పండించిన ప్రతి రైతు పంటకు సంబంధించిన వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హత కలిగిన రైతుల జాబితాను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ, ఉద్యానవన, మార్కెటింగ్ శాఖ జిల్లా అధికారులతో మామిడికాయల సేకరణ పురోగతి, ప్రభుత్వం అందించే సబ్సిడీ, అర్హులైన రైతుల గుర్తింపు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఒక్కో అర్హత గల రైతుకు అందించే సబ్సిడీ పారదర్శకంగా, నిజమైన లబ్ధిదారులకు చేరేలా ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో తప్పనిసరిగా పరిశీలించాలని ఆదేశించారు. ఇందుకోసం మండల స్థాయిలో వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు, రైతు సేవా కేంద్రం (RSK) సిబ్బంది సంయుక్త బృందాలుగా ఏర్పడి ప్రతి గ్రామంలో మామిడి పంట పండించిన రైతులను గుర్తించాలని సూచించారు. మామిడి పంటకు సంబంధించిన ప్రతి నమోదును ఈక్రాప్ వివరాలతో సరిపోల్చి, అవసరమైన చోట భౌతిక పరిశీలన నిర్వహించాలని తెలిపారు. అలాగే ఈక్రాప్‌లో నమోదు ఉండి క్షేత్రస్థాయిలో కూడా పంట ఉన్న రైతులను అర్హులుగా పరిగణించాలని తెలిపారు. ఈక్రాప్‌లో రైతు పేరు నమోదై ఉండి రైతు మరణించిన సందర్భాల్లో, వారి కుటుంబ సభ్యులు పంటను విక్రయించి ఉంటే మరణ ధ్రువీకరణ పత్రం, రెవెన్యూ శాఖ ధ్రువీకరణ, ఆధార్ తదితర ఆధారాలను పరిశీలించి, నిబంధనల మేరకు అర్హత నిర్ణయించాలని అధికారులను ఆదేశించారు. మామిడి పంట పండించిన ఒక్క రైతు కూడా ప్రభుత్వ సహాయానికి దూరం కాకుండా ప్రతి కేసును నిష్పక్షపాతంగా పరిశీలించాలని, అర్హులైన రైతులందరికీ సబ్సిడీ అందేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. అదేవిధంగా జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని మరింత విస్తరించేందుకు రైతులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, రైతులకు అవసరమైన ఎరువులు ఎలాంటి కొరత లేకుండా అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ వెంకటేష్, జిల్లా వ్యవసాయ అధికారి మురళి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సతీష్, మార్కెటింగ్ శాఖ పరమేశ్వరన్, ఆగ్రికల్చర్ అధికారి కోటేశ్వరరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## బిజెపి పాలనలో రూ.150 లక్షల కోట్ల రూపాయలు విదేశీ అప్పులు

- రామ మందిరం లెక్కలు అడిగితే బిజెపి నాయకులు పారిపోతున్నారు...
- కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్..



**చిత్తూరు జూలై 14 (మనసులో మాట ):**

బిజెపి 12 ఏళ్ల పరిపాలనలో 150 లక్షల కోట్ల రూపాయల విదేశీ అప్పులు చేసి, మన భారతదేశాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టిందని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతామోహన్ అన్నారు. మంగళవారం చిత్తూరు ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చింతామోహన్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో రూ. 50 లక్షల కోట్ల రూపాయలు విదేశీ అప్పులు ఉన్నవన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చాక గత పన్నెండేళ్ళ కాలంలో విదేశీ అప్పులను మూడింతలు పెంచి, 150 లక్షల కోట్ల రూపాయలు విదేశీ అప్పులు చేసి, మన భారతదేశాన్ని ఆర్థిక సంక్షోభం లోకి నెట్టిందన్నారు. యుపిఏ హయాంలో లీటరు పెట్రోలు, డీజిల్ ధర రూ.60 ఉంటే, ఇప్పుడు లీటరు పెట్రోలు రూ. 110 పెరిగిందన్నారు. వంట గ్యాస్ ధర కాంగ్రెస్ ప్రభుత్వంలో రూ. 350 ఉండేదని, బిజెపి అధికారంలోకి వచ్చాక గ్యాస్ సిలిండర్ ధర రూ. 1000/ చేసిందన్నారు. కోడి గుడ్డు ధర మొదలుకుని, ఎరువుల ధర, బియ్యం ధర, నూనె ధర, పప్పుల ధరలు అందనంత ఎత్తుకు ఎగబాకిందని తెలియజేశారు. అయోధ్యలో రామమందిరం పేరుతో వేల కోట్ల రూపాయలు నిధులు వసూళ్ల చేశారని ఆరోపించారు. మాయమైన నిధులు గురించి అడిగితే బిజెపి నాయకులు పారిపోతున్నారని చింతామోహన్ అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా, నల్లధనం పంచకుండా, నిత్యావసర వస్తువులు ధరలు తగ్గించకుండా బిజెపి ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతోందని మండిపడ్డారు. నిరుద్యోగులు కన్నీటితో ఉన్నారు. సామాన్య ప్రజలు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 20 నుంచి జరగనున్న పార్లమెంట్ సమావేశాల్లో భారత రాజ్యాంగాన్ని మార్చేందుకు బిజెపి సమాలోచనలు చేస్తున్నట్లు ఢిల్లీ నుంచి సమాచారం అందుతోందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ, మన్మోహన్ సింగ్ పాలనలో రైతు రుణాలు మాఫీ చేశామని, కానీ కార్పొరేట్ సంస్థల తీసుకున్న రుణాలు రూ. 16 లక్షల కోట్ల రూపాయలు బిజెపి ప్రభుత్వం మాఫీ చేసిందన్నారు. ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు, దళిత క్రైస్తవులకు ఎస్సీ స్టేటస్ అంశాలతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు వెళ్తుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో దళిత క్రైస్తవులకు ఎస్సీ స్టేటస్ విషయాన్ని చేరుస్తామని పేర్కొన్నారు. అధికారంలోకి రాగానే, రాజ్యాంగ సవరణ చేసి దళిత క్రైస్తవులకు ఎస్సీ స్టేటస్ కల్పిస్తామన్నారు. ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు, దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా అంశంతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు వెళ్తుందన్నారు. మన ఇంట్లో చిన్న పిల్లలకు జ్వరం వస్తే చాలా బాధపడిపోతాం. కానీ 20 వేల మంది చిన్న పిల్లల్ని చంపితే మోడీ ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం బాధాకరమన్నారు. తన మిత్రుడు పై అమెరికా లో కేసులు నమోదయిందని, అతన్ని కాపాడేందుకు అమెరికాకు తొత్తుగా మారిపోయారని విమర్శించారు. ప్రతిపక్ష హోదా ఇవ్వలేదని బాధపడుతున్నారు. ఆయనపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసులు 16 సంవత్సరాలుగా విచారణ సాగుతూ ఉందని, న్యాయస్థానాల్లో రాజకీయ జోక్యం పెరిగిందన్నారు. పక్క రాష్ట్రం తమిళనాడులో జగన్ అక్రమాస్తుల గురించి చర్చించుకుంటున్నారని, జయలలితకు ఒక న్యాయం? జగన్ కు మరో న్యాయమా? ఈ విషయం ప్రజల్లో విస్తృతంగా చర్చ జరుగుతోందన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా అభివృద్ధికి, చిత్తూరు జిల్లా అభివృద్ధికి చేసిందిసున్నా అని విమర్శించారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పరదేశి పాల్గొన్నారు.

## గర్భిణులకు ఉక్కపోత.. ధర్మవరం ప్రభుత్వ ఆస్పత్రిలో తిరగని ఫ్యాన్లు

**ధర్మవరం, జూలై 14: (మనసులో మాట)**



రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో గర్భిణులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ప్రసూతి వార్డులో ఏర్పాటు చేసిన పలు సీలింగ్ ఫ్యాన్లు పనిచేయకపోవడంతో వార్డులో ఉక్కపోత నెలకొని, గర్భిణులు, వారి సహాయకులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని బాధితులు వాపోతున్నారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వార్డులో ఉండడం కష్టంగా మారిందని, ఫ్యాన్లు పనిచేయకపోవడంతో వేడిని తట్టుకోవడం ఇబ్బందిగా మారిందని వారు తెలిపారు. ఈ సమస్యను పలుమార్లు ఆస్పత్రి సిబ్బంది దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం చూపలేదని ఆవేదన వ్యక్తం చేశారు.గర్భిణుల ఆరోగ్యం అత్యంత కీలకమైనదని, ప్రసూతి వార్డులో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం ఆస్పత్రి యాజమాన్యం బాధ్యత అని స్థానికులు పేర్కొంటున్నారు. పనిచేయని ఫ్యాన్లను వెంటనే మరమ్మతు చేయడంతో పాటు ప్రసూతి వార్డులో తగిన సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలని వారు కోరుతున్నారు.అయితే, ఈ ఆరోపణలపై ఆస్పత్రి అధికారుల అధికారిక స్పందన ఇంకా వెలువడలేదు. సమస్యపై సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే విచారణ చేపట్టి, వాస్తవ పరిస్థితులను పరిశీలించి గర్భిణులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## జర్నలిస్టులపై దాడి అమానుషం...!




- మంత్రుల సమక్షంలోనే మీడియాపై దాడి చేస్తే రాష్ట్ర ప్రజలకు రక్షణ ఎక్కడ..?..
- చిత్తూరులో ఆందోళనకు దిగిన పాత్రికేయులు
- ఏపీయూడబ్ల్యూజే, ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్డీవో కు వినతి పత్రం అందజేత...


**చిత్తూరు జూలై 14 (మనసులో మాట):**

తిరుపతిలో జరిగిన తెలుగుదేశం పార్టీ సమావేశంలో కవరేజీకి వెళ్ళిన మీడియా ప్రతినిధులపై దాడి చేయడం అత్యంత అమానుష చర్య అని ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు లోకనాథన్ పేర్కొన్నారు. మీడియా ప్రతినిధులపై దాడులను నిరసిస్తూ మంగళవారం చిత్తూరు ప్రెస్ క్లబ్ ఏపీయూడబ్ల్యూజే సంయుక్త ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. చిత్తూరు ప్రెస్క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు రమేష్, కాళేశ్వర రెడ్డి, ఏపీయూడబ్ల్యూ జె జిల్లా కార్యదర్శి మురళీ కృష్ణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి అశోక్ కుమార్ లతో కలిసి చిత్తూరు ప్రెస్ క్లబ్ నుంచి ర్యాలీగా వెళ్లిన పాత్రికేయులు ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు లోకనాథన్ మాట్లాడుతూ... విధి నిర్వహణలో భాగంగా టిడిపి నేతలు మధ్య తోపులాటను మీడియా కవరేజీ చేసింది. దీన్ని తట్టుకోలేని టిడిపి నేతలు కనిపించిన మీడియా కెమెరామెన్లు రిపోర్టర్ల పై భౌతిక దాడులకు దిగి రక్త గాయాలు చేయడం ప్రజాస్వామ్యంలో ఏమాత్రం హర్షించదగ్గ విషయం కాదు,అది కూడా రాష్ట్ర మంత్రుల సమక్షంలోని మీడియా ప్రతినిధులపై దాడి చేస్తున్న ఏ ఒక్కరు పట్టించుకోకపోవడం శోచనీయం. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా చెప్పుకునే మీడియాపై ఇలా దాడులు చేస్తుంటే.. రాష్ట్ర ప్రజలకు రక్షణ ఎక్కడ ఉంటుంది. మీడియాపై దాడులు చేసిన వారిపై వెంటనే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి లేని పక్షంలో జిల్లావ్యాప్తంగా ఆందోళనలు తప్పవు. రాష్ట్రస్థాయిలో జిల్లా స్థాయిలో జర్నలిస్టులపై దాడుల నివారణ కమిటీలను ఏర్పాటు చేయాలని చిత్తూరు ఆర్డీవో కు వినతిపత్రం అందించడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు పవన్, దొరస్వామి, ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు శివకుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జయప్రకాష్, కార్యవర్గ సభ్యులు సురేష్, బాల సుందరం, సీనియర్ పాత్రికేయులు వీరరాఘవులు, గౌరీ, శ్రీకాంత్, విఠల్, మురళీ, హేమంత్, రాజేష్, చంద్ర, సాయి అప్పు, జయకుమార్.. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ప్రెస్లో అధ్యక్షులు తిరుమల తదితరులు పాల్గొన్నారు.

## ఎల్పీజీ సిలిండర్ల సరఫరాలో పారదర్శకత, సకాలంలో పంపిణీకి చర్యలు తీసుకోవాలి



**జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్..**



చిత్తూరు, జూలై 14,(మనసు లో మాట) : ఎల్పీజీ సిలిండర్ల సరఫరాలో పారదర్శకత, సకాలంలో పంపిణీకి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులతో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ మంగళవారం జిల్లా సచివాలయంలోని జాయింట్ కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లాలోని ఎల్పీజీ సిలిండర్ డీలర్లతో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారులకు ఎల్పీజీ సిలిండర్లు సకాలంలో, పారదర్శకంగా అందేలా డీలర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ వినియోగదారుల నుంచి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. సిలిండర్ల సరఫరా, నిల్వలు, పంపిణీ విధానం, భద్రతా ప్రమాణాల అమలుపై సమీక్ష నిర్వహించిన ఆయన, సేవల నాణ్యతను మరింత మెరుగుపరచడంతో పాటు వినియోగదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డి.ఎస్.ఓ ఇన్నారెడ్డి లక్ష్మి, సంబంధిత శాఖ అధికారులు, జిల్లాలోని, బిపిసిఎల్, హెచ్పీసీఎల్, ఐ ఓ సి ఎల్ కంపెనీలకు సంబంధించిన 42 ఎల్పీజీ డీలర్లు పాల్గొన్నారు.

# ఎల్నినో ప్రభావాన్ని ఎదుర్కోవాలంటే సేంద్రియ సాగుపై దృష్టి పెట్టాలి



**ముదిగుబ్బ, జూలై 14: (మనసులో మాట) :**

మండలంలోని రంగాపురం, రాఘవపల్లి గ్రామాల్లో మంగళవారం "పొలం పిలుస్తోంది" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి రవీంద్ర రైతులకు ఎల్నినో పరిస్థితుల ప్రభావం నుంచి పంటలను కాపాడుకునే మార్గాలపై అవగాహన కల్పించారు. సేంద్రియ వ్యవసాయ పద్ధతులను అవలంబించడం ద్వారా ఎల్నినో ప్రభావాన్ని కొంతవరకు అధిగమించవచ్చని తెలిపారు. అలాగే వర్షాభావ పరిస్థితులను తట్టుకునే కంది, ఆముదం,అలసంద, పెసర వంటి పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. సెరికల్చర్ అధికారి రమేష్ మాట్లాడుతూ పట్టు సాగు చేస్తున్న రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తోందని, రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బుదనంపల్లి, కొడవాండ్లపల్లి రైతు సేవా కేంద్రాల సిబ్బంది అమీరున్, మనోజ్ ప్రభాకర్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# జిల్లాలోని మామిడి రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలలి

**పలమనేరు జూలై 14( మనసులో మాట):**



చిత్తూరు జిల్లా మామిడి రైతుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఉమాపతి నాయుడు,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా మామిడి రైతుల సంఘం తరపున ప్రధాన డిమాండ్లు:పసుపు,పొగాకు తరహాలో మ్యాంగో బోర్డును కూడా వెంటనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వమే రైతుల దగ్గర తోతాపురి మామిడిని కొనుగోలు చేసి గుజ్జు ఫ్యాక్టరీలకు ప్రభుత్వమే సప్లై చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను నేరుగా రైతుల అకౌంట్లో జమ చేయాలని తయారైన గుజ్జును దేశంలోని మరియు రాష్ట్రంలోని అన్ని ప్రధాన దేవాలయాలతోపాటు,యువతి యువకుల అన్ని హాస్టళ్లలోనూ,అంగన్వాడీ కేంద్రాల్లో మ్యాంగో జ్యూస్ సప్లై చేయాలనిమామిడికి కనీస మద్దతు ధరగా ₹ 25 రూపాయలు ప్రకటించాలనిగుజ్జు ఫ్యాక్టరీలు, ర్యాంపులపై రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు రాష్ట్రస్థాయి అధికారులతో పర్యవేక్షణ కమిటీలను వెంటనే ఏర్పాటు చేయాలనిగుజ్జు ఫ్యాక్టరీలు రైతులు వద్ద కొనుగోలు చేసిన తోతాపురి మామిడికాయ 10 రోజుల్లోపు డబ్బులు రైతుల అకౌంట్లో జమ చేయాలని రైతులకు ఎరువులు పురుగుమందుల తోపాటు ఇతర పనిముట్లను 50 శాతం సబ్సిడీతో అందించాలనిరైతు పండించిన తోతాపురి మామిడి నిల్వ చేసుకొనుటకు ప్రతి మండలానికి గిడ్డంగి, కోల్డ్ స్టోరేజ్ సౌకర్యములు కల్పించి మామిడి రైతులకు గిట్టుబాటు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతు పండించిన మామిడిని ఎగుమతి చేసుకొనుటకు గ్రామస్థాయి నుంచి అపేడా వారి సహకారంతో రైతులకి అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ప్రభుత్వం ద్వారా లైసెన్సులు ఇప్పించి మామిడి రైతులను ఆదుకోవాలని ఉపాధి హామీని పథకాన్ని మామిడి పంటకు పూర్తి అనుసంధానం చేయాలని పంటల బీమా పథకాన్ని మామిడి ఇతర ఉద్యాన పంటలను కూడా బీమా పథకంలో చేర్చి పకృతి వైపరీత్యాల కారణంగా నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలని మామిడి పండించే ప్రతి రైతుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఆర్థికంగా సహాయ సహకారాలు అందించి మామిడిని రైతును కాపాడాలని, మామిడి రైతుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఉమాపతి నాయుడు ప్రభుత్వాన్ని కోరారు.

# శ్రీ శ్రీ శ్రీ మానసా దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు

- పోటెత్తిన మహిళా భక్తులు

**సిద్దవటం జూలై 14 (మనసులో మాట ):**



శ్రీ శ్రీ శ్రీ మానస దేవి అమ్మవారి దర్శనానికి మహిళలు పోటెత్తారు, అమ్మవారికి కుంకుమార్చన, జలాభిషేకం, పంచామృత అభిషేకం, అగ్ని హోమం, వంటి విశేష పూజలు వైభవంగా జరిగాయి అమ్మవారి దర్శనానికి మహిళలు పోటెత్తారు. కడప జిల్లా సిద్దవటం మండలంలోని కడప చెన్నై జాతీయ రహదారి కనుములో పల్లి సమీపాన వెలసిన శ్రీ శ్రీ శ్రీ మానసా దేవి ఆలయంలో మంగళవారం అమావాస్య సందర్భంగా అమ్మవారికి, జలాభిషేకం, కుంకుమార్చన అగ్ని హోమం పంచామృత అభిషేకాలు వంటి విశేష పూజలు వైభవంగా జరిగాయి. ఆలయ పూజారి, శర్మ మాట్లాడుతూ అమ్మవారి దర్శనానికి కడప, ఒంటిమిట్ట, భాకరాపేట, మాధవరం, నందలూరు, చిన్న చౌక, గ్రామాల నుండి మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ మానసా దేవి అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని తెలిపారు ఆలయ ధర్మకర్త లక్ష్మయ్య భక్తులకు పెద్ద ఎత్తున అన్నప్రసాదాలు ఏర్పాటు చేశారని తెలిపారు ఈ కార్యక్రమంలో మహిళలు పిల్లలు పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శవ రాజకీయం జగన్ నైజం - పరామర్శ పేరుతో రాజకీయ కుట్ర

- 72 గంటల్లో పరిహారం అందించిన ఘనత చంద్రబాబుదే.

**కడప జూలై 14 మనసులో మాట.:**



ప్రభుత్వం స్పందించలేదని జగన్ అనడం సిగ్గుచేటు అని AFCOF ఛైర్మన్ యాటగిరి రాంప్రసాద్ మంగళవారం తెలుగుదేశం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కన్న తండ్రి శవం పక్కన పెట్టుకొని రాజకీయం మొదలు పెట్టిన జగన్ అదే తంతును నిరాటకంగా కొనసాగిస్తున్నాడు అన్నారు.బోటు ప్రమాదంలో గల్లంతైన ఆరుగురు మృతుల కుటుంబాలను పది రోజుల తరువాత నింపాదిగా ఇప్పుడు పరామర్శించడానికి రావడం వెనుక రాజకీయ కుట్ర దాగున్నదని తెలిపారు.పరామర్శ పేరుతో మత్స్యకారులను మభ్యపెట్టేందుకొచ్చిన జగన్ పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నాడని ఆరోపించారు.ముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులు స్పందించలేదని అనడం ఆయన నీచ రాజకీయానికి నిదర్శనమన్నారు. ప్రమాద సమాచారం తెలియగానే ముఖ్యమంత్రి మంత్రులను, అధికారులను అప్రమత్తం చేసిన విషయం ప్రతి మత్స్యకారుడికి తెలుసునన్నారు.త్రీమెన్ కమిటీ నివేదిక వచ్చేలోపే 72గంటల్లో ఒక్కో కుటుంబానికి 10 లక్షలు చొప్పున మంత్రి కొల్లు రవీంద్ర ద్వారా పరిహారం అందించిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు.బోటు కోల్పోయిన చిన్నాకు బోటు ఇప్పించే చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.వేట నిషేధ సమయంలోనూ, ప్రమాదాలు సంభవించినప్పుడు మత్స్యకారులను టీడీపీ అక్కున చేర్చుకొంటూ వస్తున్నదన్నారు.వైసీపీ ఐదు సంవత్సరాల పాలనలో పలు ప్రమాదాల్లో 63 మంది చనిపోతే ఒక్కరికి ఒక్క రూపాయి ఇవ్వలేదన్న సంగతి వాస్తవం కాదా అని ప్రశ్నించారు.కనీసం డెత్ సర్టిఫికెట్లు కూడా ఇవ్వలేదన్నారు.2023లో విశాఖపట్నం హార్బర్లో జరిగిన అగ్ని ప్రమాదంలో 45 బోట్లు పూర్తిగా, 15బోట్లు పాక్షికంగా కాలిపోతే బాధితులకు ఒక్క పైసా సాయం చేయలేదని మండిపడ్డారు.చెరువులు, రిజర్వాయర్లపై మత్స్యకారులకున్న హక్కులను జిఒ 217 ద్వారా కాలరాసే కుట్రకు పాల్పడింది వాస్తవం కాదా అన్నారు. చంద్రబాబు సారథ్యంలో కూటమి సర్కార్ అధికారంలోకి రాగానే ప్రమాదంలో మరణించిన 63మందికి రూ 3.15కోట్లు అందించిందన్నారు.మత్స్యకారుల పాలిట శాపంగా మారిన 217 జిఒను చంద్రబాబు రద్దు చేసి ఉపశమనం కలిగించారన్నారు.నాలుగు లక్షల మంది మత్స్యకారులకు గ్రూప్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ ద్వారా ఆర్థిక భద్రత కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు.ఇవే కాక మత్స్యకారుల క్షేమానికి, సంక్షేమానికి ఎన్నో పథకాలు అమలు చేస్తున్నదని చెప్పారు.జగన్ ప్రమాదాలను కూడా రాజకీయానికి ఉపయోగించుకోవాలని చూడడం దుర్మార్గమన్నారు.పచ్చి అబద్ధాలు ఆడుతున్న జగన్ నైజం ప్రతి మత్స్యకారుడికి తెలుసునని ఎన్ని కుట్రలు చేసిన మత్స్యకార కుటుంబాలన్నీ కూటమి పక్షానే నిలుస్తాయన్నారు. కళ్ళు మూసి తెరిచే లోపు మూడు సంవత్సరాలు పూర్తి కావచ్చునేమో గానీ జగన్ మాత్రం ముఖ్యమంత్రి కాదని కాలేదని పగటి కలలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ లు మానా చంద్ర శేఖర్, మల్లెల వెంకట సుబ్బయ్య, బెస్త నాయకులు బోలా చేపల సుబ్బారాయుడు, ఎర్రబెల్లి సొసైటీ ప్రెసిడెంట్ వెంకట రాయుడు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద ఇన్సూరెన్స్ సద్వినియోగం చేసుకోండి

- చెన్నూరు మండల వ్యవసాయ అధికారి కె శ్రీదేవి

**చెన్నూరు, మనసులో మాట జులై 14:**

చెన్నూరు మండలంలో రైతులు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద ఇన్సూరెన్స్ రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కే శ్రీదేవి కోరారు .చెన్నూరు మండలం శివాల పల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు , మండల వ్యవసాయ అధికారి కే శ్రీదేవి మాట్లాడుతూ రైతులు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద ఇన్సూరెన్స్ అమౌంట్ ను బ్యాంకుల ద్వారా గాని, మీసేవ సెంటర్ ద్వారా గాని లేదా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన వెబ్సైట్లో రైతులు సొంతంగా చేసుకునే అవకాశం కూడా కలదు అని తెలియజేసారు.జొన్న, మినుము, కంది, పసుపు పంటలకు ప్రీమియం జూలై 31వ తేదీ లోపల చెల్లించవలసి ఉంటుంది. వరి పంటకు ఆగస్టు 15వ తేదీ వరకు ప్రీమియం చెల్లించవచ్చును. ఇందుకు ఆధార్ కార్డ్, బ్యాంకు బుక్, పాస్ బుక్ అలాగే పంట వేసుకున్నట్టు సెల్ఫ్ డిక్లరేషన్ ఫామ్ కావలెను. అదే కౌలు రైతుకు సిసిఆర్సి కార్డు గాని, ఓనర్ రైతు మరియు కౌలు రైతు మధ్య చేసుకున్న ఎగ్రిమెంట్ గాని సమర్పించవలసి ఉంటుంది అని చెప్పారు. ప్రీ మన్సూను డ్రై సోయింగ్ కింద 25 రకాల విత్తనాలు పొలం లో చల్లుకొని భూమిని సారవంతం చేసుకోవాలి అని తెలిపారు. అలాగే లోతు దుక్కులు చేసుకొని పడిన వర్షం పొలంలోనే ఇంకినట్టు చేసుకోవాలి అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో



అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ ఐ పావని, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్ వన్ వెంకటయ్య మరియు ఇతర సిబ్బంది,వీఆర్పి పుల్లయ్య మరియు రైతులు పాల్గొన్నారు.

# జిల్లాలో 99.95 శాతం ఓటరు వివరాల డిజిటలైజేషన్ పూర్తి



- వంద శాతం పూర్తి చేయడమే లక్ష్యం – జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్..

**చిత్తూరు, జూలై14(మనసు లో మాట):**

జిల్లాలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమం వేగంగా కొనసాగుతోందని, ఓటరు వివరాల డిజిటలైజేషన్ ఇప్పటికే 99.95 శాతానికి చేరుకుందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ సమావేశపు మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లాలో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ రోజు వరకు డిజిటలైజేషన్ ప్రక్రియను వంద శాతం పూర్తి చేయడమే లక్ష్యంగా అధికారులు కృషి చేస్తున్నారని తెలిపారు. జిల్లాలో మొత్తం 13,40,126 మంది ఓటర్లకు గాను 13,39,675 ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేయగా, 99.97 శాతం పంపిణీ పూర్తయిందన్నారు. ఇప్పటివరకు 13,39,054 ఫారాలను డిజిటలైజ్ చేయడంతో పురోగతి 99.92 శాతానికి చేరిందని తెలిపారు. నియోజకవర్గాల వారీగా నగరిలో 100 శాతం, జి.డి.నెల్లూరులో 100 శాతం, పలమనేరులో 99.99 శాతం, పూతలపట్టులో 99.95 శాతం, చిత్తూరులో 100 శాతం, కుప్పంలో 99.59 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని వివరించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఇప్పటివరకు 41,503 మంది మరణించిన ఓటర్లు, 53,694 మంది శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు, 17,675 మంది ఇతర ప్రాంతాల్లో ఇప్పటికే ఓటర్లుగా నమోదైన వారు, 21,865 మంది గైర్హాజరు, 197 ఇతర కేసులు గుర్తించినట్లు తెలిపారు. మొత్తం 1,34,934 మందిని అన్‌కలెక్టబుల్‌గా గుర్తించామని, తుది పరిశీలన అనంతరం ఈ సంఖ్యలో మార్పులు ఉండే అవకాశం ఉందన్నారు. జిల్లాలో 1,511 మంది బీఎల్ఓలు విధులు నిర్వహిస్తున్నారని, ప్రతి వారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నామని, అలాగే జూలై 21న ముసాయిదా ఓటరు జాబితాను విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఓటర్ల వివరాల్లో మార్పులు, సవరణలు అవసరమైన వారు ఎన్నికల సంఘం అందుబాటులోకి తీసుకొచ్చిన 'బుక్ ఏ కాల్ విత్ బీఎల్ఓ' సేవను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, అసిస్టెంట్ కలెక్టర్ వెంకటేష్, డిఆర్ఓ కె మోహన్ కుమార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆమ్ ఆద్మీ పార్టీ, చిత్తూరు కె.బాలసుబ్రహ్మణ్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి, భారతీయ జనతా పార్టీ, చిత్తూరు అట్లూరి శ్రీనివాస్, బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇంచార్జ్ బి. లోకనాథం, రాష్ట్ర అధికార ప్రతినిధి, తెలుగుదేశం పార్టీ, చిత్తూరు వి.సురేంద్ర కుమార్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యం. విజయ సింహారెడ్డి, స్టేట్ ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్స్ వింగ్ వైస్ ప్రెసిడెంట్, కాన్స్టిట్యూఎన్సీ గ్రీవెన్స్ సెల్ ప్రెసిడెంట్, ఎన్.ఉదయ్ కుమార్ రెడ్డి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ డి సి డి ప్రెసిడెంట్ డి.రమేష్ బాబు, జనసేన పార్టీ దేవినేని యశ్వంత్, చిత్తూరు జిల్లా సెక్రెటరీ, ఎలెక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ రాజేంద్ర, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూరు జిల్లాలో ఖర్జూరపు తోటను విధ్వంసం చేసిన ఏనుగులు...



**చిత్తూరు జూలై 14 (మనసు లో మాట):**

చిత్తూరు జిల్లా గుడిపాల మండలం, గుడిపాల పంచాయితీ, వెంగమ నాయుడు కండ్రిగ గ్రామానికి చెందిన, తుమ్మల చంద్రశేఖర్ నాయుడు పొలంలోని, చాలా విలువైన ఖర్జూరపు పంట చెట్లను గత రాత్రి, ఏనుగులు గుంపు ధ్వంసం చేశాయి కారణంగా లక్షల రూపాయలు పట్టుచీనను రైతులు చంద్రశేఖర్ నాయుడు నష్టపోవడం జరిగింది, గతంలో ఇదే ప్రాంతం సరిహద్దుల్లో కొబ్బరి తోటలకు ఏనుగులు గుంపు నష్టం చేశాయి ప్రభుత్వం, అటవీ శాఖ అధికారులు, సదరు రైతుకు నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకుని, భవిష్యత్తులో ఏనుగులు పంట పొలాల పైకి రాకుండా నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు..

## చవటపల్లి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కమిషనర్....



**చిత్తూరు ,జూలై 14,(మనసులో మాట):**

నగరపాలక పరిధిలో చవటపల్లి వద్ద జరుగుతున్న సిమెంటు రోడ్డు నిర్మాణ పనులను కమిషనర్ పి నరసింహ ప్రసాద్ పరిశీలించారు. మంగళవారం కమిషనర్, మున్సిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి కలిసి సంతపేట ముత్యాలమ్మ గుడి నుండి చవటపల్లి వరకు రూ.2.80 కోట్లతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్లను తనిఖీ చేశారు. నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం రోడ్డు పనులు జరగాలన్నారు. నాణ్యతకు పెద్దపీట వేయాలని అధికారులు, గుత్తేదారులకు సూచించారు. పలు ప్రాంతాల్లో రోడ్డు నిర్మాణం జరిగిన తీరును ఇంజనీరింగ్ అధికారులతో కలిసి తనిఖీ చేశారు. క్యూరింగ్ పనులు పక్కాగా నిర్దేశించిన సమయం మేరా చేపట్టాలన్నారు. కట్టమంచి సాంబయ్య కండిగ బైపాస్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు, గుత్తేదారులు పాల్గొన్నారు.

## సీబీఆర్ డ్యాం బాధితులకు వెంటనే పునరావాస పరిహారం చెల్లించాలి

- వెంగమేష్ చౌదరి, చల్లా శ్రీనివాసులు

**ముదిగుబ్బ, జూలై 14: (మనసులో మాట) :**



సత్యసాయి జిల్లా ముదిగుబ్బ, తాడిమర్రి మండలాల సరిహద్దులో కడప జిల్లా పార్లపల్లి వద్ద నిర్మించిన చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (సీబీఆర్) కారణంగా నివాసాలు కోల్పోయిన బాధితులకు తక్షణమే పునరావాస పరిహారం చెల్లించాలని జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ (ఎన్‌హెచ్ఆర్సీ) జాతీయ కన్వీనర్ బాసినేని వెంగమేష్ చౌదరి, సీపీఐ ముదిగుబ్బ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో వారు మాట్లాడుతూ, దాదాపు 20 ఏళ్ల క్రితమే నిర్మాణం పూర్తయిన ఈ రిజర్వాయర్ వల్ల సత్యసాయి జిల్లాలోని ముదిగుబ్బ, తాడిమర్రి మండలాల పరిధిలో సుమారు 13 గ్రామాల భూములు, ఇళ్లు ముంపునకు గురయ్యాయని తెలిపారు. ఇప్పటికే పలు గ్రామాల బాధితులకు పునరావాస పరిహారం అందించినప్పటికీ, ముదిగుబ్బ మండలం చిన్నకోట్ల పంచాయతీ పరిధిలోని ఎర్రగుంటపల్లి గ్రామ బాధితులకు ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా పరిహారం అందలేదని ఆరోపించారు. 2005లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఒక్కో ఇంటికి రూ.2.50 లక్షల చొప్పున పరిహారం చెల్లించాలని జీవో జారీ చేశారని గుర్తుచేశారు. ప్రస్తుత మార్కెట్ విలువలను పరిగణనలోకి తీసుకుంటే గ్రామంలోని సుమారు 250 మంది బాధితులకు ఒక్కో ఇంటికి రూ.10 లక్షల నుంచి రూ.13 లక్షల వరకు, మొత్తం రూ.25 కోట్లకు పైగా పరిహారం మంజూరు చేయాల్సి ఉందని పేర్కొన్నారు. గత 20 ఏళ్లుగా ఎర్రగుంటపల్లి గ్రామస్తులు పరిహారం కోసం ప్రజాప్రతినిధులు, అధికారుల చుట్టూ తిరుగుతున్నప్పటికీ న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ధర్మవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌లకు పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినా ఫలితం లేకపోయిందని విమర్శించారు. కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎర్రగుంటపల్లి గ్రామ బాధితులకు తగిన పునరావాస నష్టపరిహారాన్ని వెంటనే మంజూరు చేయాలని వెంగమేష్ చౌదరి, చల్లా శ్రీనివాసులు ప్రభుత్వాన్ని కోరారు.

## ఎన్యుమరేషన్, డిజిటలైజేషన్ ప్రక్రియ పరిశీలన



**దుత్తలూరు, జూలై 14 (మనసులో మాట):** నర్రవాడ గ్రామపంచాయతీ పరిధిలోని 116, 117, 118, 119 పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న ఓటర్ల ఎన్యుమరేషన్ ఫారాల స్వీకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియను మంగళవారం బీజేపీ కిసాన్ మోర్చా నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు మేకపాటి మాల్యాద్రి నాయుడు పరిశీలించారు. ఆయనతో పాటు టీడీపీ యువ నాయకుడు దారపనేని హరి, టీడీపీ బూత్ కోకన్వీనర్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో మాట్లాడిన వారు, ప్రతి ఓటరు వివరాలను ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా నమోదు చేయాలని సూచించారు. డిజిటలైజేషన్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పూర్తి చేసి, అర్హులైన ప్రతి ఓటరికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను విజ్ఞప్తి చేశారు.ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు ఎంతో విలువైనదని, ప్రతి ఓటరు వివరాలు ఖచ్చితంగా నమోదు కావడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ సందర్భంగా మాల్యాద్రి నాయుడు పేర్కొన్నారు.

## అమరావతి ఛాంపియన్‌షిప్ 2026కు అన్నమయ్య జిల్లా సిద్ధం



**మదనపల్లె, (మనసులో మాట) జూలై 14:** అమరావతి ఛాంపియన్షిప్-2026లో భాగంగా నిర్వహించనున్న నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీల కోసం అన్నమయ్య జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి జి. చంద్రశేఖర్ తెలిపారు. రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) ఆదేశాల మేరకు అండర్-17 మరియు అండర్-23 బాలురు, బాలికలకు మొత్తం 12 క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని మదనపల్లె, రాయచోటి, తంబళ్లపల్లె, పీలేరు, రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గ కేంద్రాల్లో జూలై 20 నుంచి 25 వరకు దశలవారీగా పోటీలు నిర్వహించనున్నారు. వాలీబాల్, బ్యాడ్మింటన్, చెస్, ఖోఖో, బాస్కెట్‌బాల్, హాకీ, ఆర్చరీ, వెయిట్‌లిఫ్టింగ్, అథ్లెటిక్స్, కబడ్డీ, యోగా, బాక్సింగ్ విభాగాల్లో పోటీలు జరగనున్నాయి. ప్రతి నియోజకవర్గానికి ఇన్‌చార్జిలను నియమించి, వారి సంప్రదింపు వివరాలను కూడా ప్రకటించినట్లు తెలిపారు. పోటీల నిర్వహణ కోసం ప్రతి నియోజకవర్గంలో సంబంధిత పీ.ఈ.టి లు, పీ.డి లను నియమించి,ఎస్.జి.ఎఫ్ కార్యదర్శులతో సమన్వయం చేస్తూ అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అలాగే జిల్లా విద్యాశాఖ సహకారంతో వేదిక పాఠశాలల్లో పాల్గొనే విద్యార్థులకు మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించే ఏర్పాట్లు కూడా చేసినట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి పేర్కొన్నారు.

# ఉపాధ్యాయుల సహనాన్ని పరీక్షించవద్దు

- ర్యాలీ, పికెటింగ్ లో ఫ్యాప్టో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లు రఘునాథరెడ్డి, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి రాజా




**కడప జూలై 14 మనసులో మాట:** రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సహనాన్ని పరీక్షించవద్దని ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లు రఘునాథరెడ్డి, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా పేర్కొన్నారు. మంగళవారం ఫ్యాప్టో ఉద్యమ పిలుపులో భాగంగా ఫ్యాప్టో జిల్లా అధ్యక్షుడు సంగమేశ్వర్ రెడ్డి అధ్యక్షతన నగరంలో ర్యాలీ, కలెక్టరేట్ ఎదుట పికెటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునాథ రెడ్డి, లక్ష్మి రాజా మాట్లాడుతూ ఉపాధ్యాయ, ఉద్యోగ సమస్యల పట్ల ప్రభుత్వ వైఖరి పై మండిపడ్డారు. సంవత్సరాలు గడుస్తున్న ఆర్థిక ప్రయోజనాల పై ప్రభుత్వం శీతకన్ను ప్రదర్శించడం, ఇన్ సర్వీస్ ఉపాధ్యాయుల ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) మార్గదర్శకాలపై ప్రాతినిధ్యాలపై నిర్ణయ జాప్యం, పాఠశాలలు తెరిచి నెల కూడా కాకమునుపే పదవ తరగతికి మిషన్ 2027 పేరుతో కార్యాచరణ ప్రణాళిక ప్రకటించడం చూస్తుంటే ఉపాధ్యాయుల సహనాన్ని ప్రభుత్వం పరీక్షిస్తున్నట్టుందని, ఇది మంచిది కాదని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేసి, సమస్యలను పరిష్కరించడాన్ని విస్మరిస్తున్నారన్నారు. 12వ పిఆర్సీ గడువు ముగిసి మూడేళ్లు అవుతున్నా పిఆర్సీని అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదన్నారు. పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగులతో పాటు సర్వీసులో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు జరుగుతున్న నష్టాన్ని దృష్టిలో ఉంచుకుని తక్షణం 12వ పిఆర్సీ కమిషన్ ను ఏర్పాటు చేసి, పిఆర్సీ అమలయ్యే వరకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 29 శాతం మధ్యంతర భృతిని చెల్లించాలన్నారు. ఆర్థిక బకాయిలను కూటమి ప్రభుత్వం కొంతమేరకు చెల్లించినప్పటికీ, ఇంకా రూ.25 వేల కోట్లు పైబడి బకాయిలు పేరుకపోయాయన్నారు. వీటి చెల్లింపులలో నిర్దిష్టమైన కాల వ్యవధి లేకపోవడం వల్ల పూర్తిస్థాయిలో బకాయిల చెల్లింపులు లేవన్నారు. నాలుగు డిఏలు పెండింగ్ ఉన్నా పాలకులు కనీసం స్పందించడం లేదని విమర్శించారు. మూడు సంవత్సరాలుగా సరెండర్ లీవ్ బకాయిల చెల్లింపులు లేవని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలను కారణంగా చూపి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు టెట్ ఉత్తీర్ణత సాధించాలనడం తగదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో చర్చించి విద్యాహక్కు చట్టం 2009 సెక్షన్ 23(1) సవరించడానికి కృషి చేయాలని కోరారు. పార్లమెంటులో చట్ట సవరణ జరిపే లోపు ఉపాధ్యాయులపై ఒత్తిడి, బోధనకు ఆటంకం లేకుండా ఆఫ్లైన్ విధానంలో ప్రత్యేక టెట్ ఉపాధ్యాయుల కొరకు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సెక్రటరీ జనరల్ రాళ్లపల్లి అబ్దుల్లా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సయ్యద్ ఇక్బాల్,యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ్ కుమార్, పాలెం మహేష్ బాబు, ఏపీటీఎఫ్ 257,ఏపీటీఎఫ్ 1938, ప్రధానోపాధ్యాయుల సంఘం, వ్యాయామ ఉపాధ్యాయుల అసోసియేషన్, రూటా,ఆప్టా, బి టి ఏ సంఘాల నుంచి ఇలియాస్ బాష, వి. వి.వీరాంజుల రెడ్డి, శివశంకర్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, బత్తల రాజు, శ్యామలాదేవి, సుబ్బారెడ్డి, హరి కొండయ్య, విజయకుమార్, మహేష్ బాబు, సాజిద్, ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రామ్మూర్తి నాయుడు, కార్యదర్శి నాగ ముని రెడ్డి, ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఎస్ఐఆర్ ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియ వేగవంతం



**ముదిగుబ్బ, జూలై 14: (మనసులో మాట):** ధర్మవరం నియోజకవర్గ ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు ముదిగుబ్బ మండలంలోని క్లస్టర్-3 పరిధిలో మంగళవారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఓటర్ వెరిఫికేషన్ చేపట్టారు.మలకవేముల, ఎనుములవారిపల్లి, ఎన్ఎస్‌పీ కొట్టాల, మల్లమ్మకొట్టాల గ్రామాలకు చెందిన 82, 83, 84, 85 బూత్‌ల పరిధిలో బీఎల్ఏలు, బీఎల్‌వోలు, సచివాలయ సిబ్బంది, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, నాయకులు పాల్గొని ఓటరు జాబితాల పరిశీలన, దరఖాస్తుల నమోదు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని, ఓటరు జాబితాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ పూర్తి చేసిన దరఖాస్తులను వెంటనే బీఎల్‌వోల ద్వారా అప్‌లోడ్ చేయాలని సూచించారు. అలాగే బూత్ కన్వీనర్లు తమ బూత్‌కు సంబంధించిన దరఖాస్తులను మై టీడీపీ యాప్‌లో నమోదు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ముదిగుబ్బ మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి, క్లస్టర్-3 ఇన్‌చార్జి చినగాని నరసింహ యాదవ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు బండి మల్లికార్జున, సీనియర్ నాయకులు రమణా నాయక్, బెల్లం సూరి, రామాంజనేయులు, అల్లా బక్షుతో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈతకు వెళ్లి గల్లంతయిన సుకుమార్ మృతదేహం లభ్యం



**వరదయ్యపాలెం జూలై14(మనసులో మాట):** తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం మరదవాడ సమీపంలోని క్వారీ గుంటలో మునిగి యువకుడు మృతి చెందిన ఘటన విషాదాన్ని నింపింది. బీఎన్ కండ్రిగ మండలం నెలవాయి గ్రామానికి చెందిన జడ సుకుమార్ (22) అవంతి ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. ఆదివారం ముగ్గురు స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లిన సుకుమార్ లోతైన నీటిలో మునిగి గల్లంతయ్యాడు. సమాచారం అందుకున్న వరదయ్యపాలెం ఎస్ఐ మల్లికార్జున్ సిబ్బందితో ఘటనాస్థలికి చేరుకుని, APSDRS భద్రతా దళాలతో కలిసి మూడు రోజుల పాటు గాలింపు చర్యలు చేపట్టారు.సోమవారం మధ్యాహ్నం సుకుమార్ మృతదేహాన్ని నీటి నుంచి వెలికితీశారు. ఘటనపై సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, టీడీపీ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేసి, బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కాగా, ఈ ఘటనపై కుటుంబ సభ్యులు అనుమానాలు వ్యక్తం చేయడంతో పూర్తి స్థాయి విచారణ చేపట్టి వాస్తవాలను వెల్లడిస్తామని సత్యవేడు సీఐ తెలిపారు.

# గర్భిణులకు మూడు రోజుల ఉచిత వైద్య శిబిరం

- విజయలక్ష్మి హాస్పిటల్‌లో ఉచిత పరీక్షలు, స్కానింగ్ – సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ల పిలుపు




**ధర్మవరం, జూలై 14 8మనసులో మాట):**

గర్భిణీ స్త్రీల ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ ధర్మవరం పట్టణంలోని విజయలక్ష్మి హాస్పిటల్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఆస్పత్రి అధినేతలు డాక్టర్ ఎల్. మదన్మోహన్, డాక్టర్ ఎల్. లక్ష్మీరమ తెలిపారు. పట్టణంలోని పుట్టపర్తి రోడ్, మాంగల్య షాపింగ్ మాల్ పక్కన, ఆంజనేయస్వామి ఆలయం వెనుక, జోగోని గుంట వీధిలో ఉన్న విజయలక్ష్మి హాస్పిటల్‌లో జూలై 16 నుంచి 18వ తేదీ వరకు ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు వారు వెల్లడించారు.ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు ఉచిత వైద్య పరీక్షలతో పాటు స్కానింగ్ సేవలు అందించనున్నట్లు తెలిపారు. ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ ఎల్. లక్ష్మీరమ ఆధ్వర్యంలో గర్భిణీలకు అవసరమైన వైద్య పరీక్షలు, సలహాలు, చికిత్సలు పూర్తిగా ఉచితంగా అందజేయనున్నట్లు పేర్కొన్నారు.గర్భధారణ సమయంలో తల్లి, శిశువు ఆరోగ్య పరిరక్షణకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం ఎంతో అవసరమని, ఈ నేపథ్యంలో ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల గర్భిణీ స్త్రీలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ మదన్మోహన్, డాక్టర్ లక్ష్మీరమ విజ్ఞప్తి చేశారు.ఈ శిబిరం ద్వారా గర్భిణీల ఆరోగ్య పరిస్థితిని ముందుగానే అంచనా వేసి అవసరమైన వైద్య సూచనలు అందించడం ద్వారా సురక్షిత మాతృత్వానికి తోడ్పాటు అందించడమే తమ లక్ష్యమని వారు తెలిపారు. ఉచితంగా అందిస్తున్న ఈ సేవలను అర్హులైన గర్భిణీ స్త్రీలు వినియోగించుకోవాలని ఆస్పత్రి యాజమాన్యం కోరింది.

# పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించిన వ్యవసాయ శాఖ



**వరికుంటపాడు జూలై 14 (మనసులో మాట) :**

వరికుంటపాడు మండలంలోని వెంపాడు గ్రామంలో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు రైతులతో నేరుగా పొలాల్లో సమావేశమై ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో చేపట్టాల్సిన సాగు విధానాలు, నాణ్యమైన విత్తనాల వినియోగం, సమతుల్య ఎరువుల వాడకం, చీడపీడల నివారణ, పంటల సంరక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. అలాగే రైతులు పంటలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వ్యాధులు, చీడపీడల లక్షణాలు కనిపించిన వెంటనే వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ పథకాలు, సబ్సిడీలు, పంటల నమోదు, పంట బీమా తదితర అంశాలపై వివరించారు. రైతులు అడిగిన సందేహాలకు అధికారులు సమాధానాలు ఇచ్చి, శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామ రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాల పరిరక్షణకై సంతకాల సేకరణ ఉద్యమం.. పరిరక్షణ కమిటీ



**వెంకటగిరి జూలై 14 (మనసులో మాట):**

తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణ నడిబొడ్డున ఉన్న సమితి స్థలంతో పాటు, జిల్లా పరిషత్ హైస్కూల్ క్రీడామైదానం భూకబ్జాదారుల పరం కాకుండా ప్రజలందరూ అడ్డుకోవాలని ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కమిటీ పిలుపునిచ్చింది.మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న తహసిల్దారుని కలిసి సమితి స్థలం అని తెలిపే అన్ని రకాల డాక్యుమెంట్లు ఉన్నందున వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించాలని కోరారు. సమితి భవనాల నిర్మాణం కొరకై అప్పటి బీడీవో ప్రైవేటు వ్యక్తుల నుంచి స్థలం కొనుగోలు చేసిన డాక్యుమెంట్లు, సమితికి చెందిన స్థలం అని తెలియపరుస్తున్న ఎఫ్ఎంబి స్కెచ్ లు, విశ్వోదయ కళాశాల కొరకై కొనుగోలు చేసిన డాక్యుమెంట్లలో కూడా ఉత్తరపు హద్దు ప్రభుత్వ స్థలంగా పేర్కొనబడిన అంశాలను గతంలో రెవెన్యూ కోర్టులో దృష్టికి తెచ్చామని వీలైనంత త్వరగా రెవెన్యూ రికార్డులలో మార్పులు చేస్తూ సమితి స్థలంగా గుర్తించాలని కోరారు.అనంతరం జరిగిన మీడియా సమావేశంలో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కమిటీ నాయకులు బికే ప్రసాద్ మాట్లాడుతూ సమితి స్థలాలు కానీ, జిల్లా పరిషత్ హై స్కూల్ క్రీడామైదానం కానీ పూర్తిగా ప్రభుత్వానికి చెందినవేనని వీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత వెంకటగిరి ప్రజలందరిపై ఉందని గుర్తు చేశారు. అబ్దుల్ కరీం సాహెబ్ నుంచి ప్రభుత్వం కొనుగోలు చేసిందని అప్పటి రెవెన్యూ అధికారుల అలసత్వంతో వారి పేర్లుఅలాగేకొనసాగాయని అన్ని రకాల రికార్డులు ఉన్నందున సమితి స్థలాలుగా పరిగణించాలాన్నారు.వారసులుగాచెప్పబడుతున్న వారి వద్ద ఎలాంటి ఆధారాలు లేనట్లు తేలిపోయిందన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం స్థలాన్ని కూడా రికార్డుల్లో ఐదుగురి పేర్లతో నమోదు చేసుకున్నారని ఈ స్థలం ప్రభుత్వానికి చెందినదని జిల్లా పరిషత్ హై స్కూల్ క్రీడా మైదానం కొరకు కేటాయిస్తూ గతంలో అధికారులు ప్రొసీడింగ్స్ కూడా ఇచ్చి ఉన్నారని తెలియజేశారు. తప్పుడు పత్రాలు సృష్టించి ఎవరైనా కబ్జా చేయడానికి ప్రయత్నిస్తే చూస్తూ ఊరుకోబోమని, ప్రజలంతా వీటిని కాపాడుకోవడానికి ముందుకు రావాలన్నారు. త్వరలో పెద్ద ఎత్తున సంతకాల సేకరణ ఉద్యమం చేపడతామని తెలిపారు. పరిరక్షణ సమితి సభ్యులు ఎస్వీ నరసింహులు మాట్లాడుతూ ఈ ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న వారంతా ప్రజా సంఘాల నాయకులు గానీ, ప్రభుత్వ ఉద్యోగాలు చేసి విశ్రాంత జీవితం గడుపుతున్న మేము గానీ నిస్వార్థంగా పోరాడుతున్నామని తెలిపారు. వెంకటగిరి పట్టణ ప్రజల భవిష్యత్తు అవసరాల కొరకు క్రీడా మైదానాలు, ప్రభుత్వస్థలాలుకాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీకళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ వివి రమణారెడ్డి, విశ్వోదయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం కార్యదర్శి అల్లం రాజా, ఏపీటీఎఫ్ సీనియర్ నాయకులు గౌస్ బాషా, రైతు కూలీ సంఘం నాయకులు జి కృష్ణారెడ్డి, వివి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి మత్తులో యువకుల వీరంగం వార్తలు అవాస్తవం



- మద్యం మత్తులో జరిగిన ఘటనే.. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ప్రచారాన్ని ఖండించిన పోలీసులు

**ధర్మవరం, జూలై 15 (మనసులో మాట):**

ఇటీవల సోషల్ మీడియా, కొన్ని దినపత్రికల్లో ధర్మవరం పట్టణంలో "గంజాయి మత్తులో యువకులు రోడ్డుపై వీరంగం సృష్టించి ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు" అంటూ ప్రచారం జరుగుతున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని వన్‌టౌన్ సీఐ రెడ్డప్ప, టూ టౌన్ సీఐ జయనాయక్, టూ టౌన్ ఎస్ఐ వీరేష్ స్పష్టం చేశారు. బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు ఘటనకు సంబంధించిన వాస్తవాలను వెల్లడించారు. పోలీసుల కథనం ప్రకారం, జూలై 15న ఇందిరమ్మ కాలనీలో రోడ్డు పక్కన ఉన్న సిమెంట్ ఇటుకల బట్టి వద్ద హరీష్, సురేష్, శర్మాస్ వలి, మహేష్, మహబూబ్ బాషా అనే వ్యక్తులు మద్యం మత్తులో ఇటుకల బట్టి యజమాని రియావుద్దీన్‌తో గొడవపడి దాడికి పాల్పడినట్లు ఫిర్యాదు అందిందన్నారు. ఫిర్యాదు మేరకు వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.నిందితులను విచారించగా వారు ముందుగా వైన్ షాపులో మద్యం సేవించి, అనంతరం కల్లు దుకాణంలో కల్లు తాగిన తర్వాత మద్యం మత్తులో గొడవకు పాల్పడినట్లు అంగీకరించినట్లు పోలీసులు వెల్లడించారు. ఘటనకు సంబంధించిన సీసీ కెమెరా ఫుటేజ్‌ను పరిశీలించగా కూడా ఇదే విషయం నిర్ధారణ అయినట్లు తెలిపారు. అసత్య ప్రచారాలను నమ్మవద్దని, నిర్ధారించని సమాచారాన్ని సోషల్ మీడియాలో షేర్ చేయకుండా ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పోలీసులు సూచించారు. అలాగే ఎక్కడైనా గంజాయి విక్రయాలు లేదా వినియోగం జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే 100, 112, 1972 లేదా 6305800429 నంబర్లకు సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# జెడ్పీ గర్ల్స్ హైస్కూల్‌లో ప్రకృతి వ్యవసాయ అవగాహన కార్యక్రమం



- ఎం.టి. వెంకట రమణ

**లక్కిరెడ్డిపల్లి జూలై 14 (మనసులోమాట):**

లక్కిరెడ్డిపల్లి మండలం, గ్రామంలోని జెడ్పీ గర్ల్స్ హైస్కూల్‌లో ఈరోజు ప్రకృతి వ్యవసాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం.టి. వెంకట రమణ ప్రకృతి వ్యవసాయం ఉపయోగాలు, ప్రయోజనాలు, రసాయన రహిత సాగు ద్వారా ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తి, నేల సారవంతత పెంపు, పర్యావరణ పరిరక్షణ మరియు రైతుల సాగు ఖర్చుల తగ్గింపు వంటి అంశాలపై విద్యార్థులకు వివరించారు. జెండర్ ఇంటర్న్ సురేష్ కిచెన్ గార్డెన్ల ప్రాముఖ్యత, వాటి నిర్వహణ విధానాలు, ఇంటి వద్ద సేంద్రీయ కూరగాయల ఉత్పత్తి ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. అలాగే ఏగ్రేడ్, ఏటీఎం మోడల్, పీఎండీఎస్ మోడళ్ల గురించి అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల ఆవరణలో కిచెన్ గార్డెన్లను ఏర్పాటు చేసి విద్యార్థులతో మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కె. శ్రీదేవి, ఎఫ్ఎంటీ గంగిరెడ్డి, ఐసీఆర్‌పీ సభ్యులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# గోట్లూరులో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం



- ఖరీఫ్-2026 పంటల యాజమాన్యంపై రైతులకు అవగాహన – జూలై 31లోగా పంట బీమా, క్రాప్ రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని సూచన

**ధర్మవరం, జూలై 15 (మనసులో మాట):**

శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం మండలంలోని గోట్లూరు గ్రామంలో ఖరీఫ్-2026 సీజన్‌ను పురస్కరించుకుని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ధర్మవరం సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏడీఏ) లక్ష్మణ్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై రైతులకు పంటల యాజమాన్యంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో రైతులు వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని శాస్త్రీయ విధానాల్లో సాగు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా వేరుశనగ, చెరకు (చీని) పంటల్లో అనుసరించాల్సిన ఆధునిక సాగు పద్ధతులు, సమతుల్య ఎరువుల వినియోగం, చీడపీడల నివారణ, నీటి యాజమాన్యం తదితర అంశాలపై రైతులకు వివరించారు.అలాగే వరి, మొక్కజొన్న, కందులు, ఆముదం, రాగి పంటలు సాగు చేసే రైతులందరూ తప్పనిసరిగా పంట బీమా చేయించుకోవాలని సూచించారు. పంట బీమా నమోదు చేసుకునేందుకు జూలై 31 చివరి తేదీ అని పేర్కొంటూ, గడువు ముగిసేలోపు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందాలంటే ప్రతి రైతు తమ సాగు చేస్తున్న పంటల వివరాలను ప్రభుత్వ పోర్టల్‌లో క్రాప్ రిజిస్ట్రేషన్ చేయించుకోవడం తప్పనిసరి అని తెలిపారు. పంట నమోదు ద్వారా భవిష్యత్తులో అందించే బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ, ప్రకృతి వైపరీత్యాల పరిహారం వంటి ప్రభుత్వ ప్రయోజనాలు సులభంగా అందుతాయని వివరించారు.వ్యవసాయ శాఖ సూచనలు పాటిస్తూ నాణ్యమైన విత్తనాలు, శాస్త్రీయ సాగు పద్ధతులను అవలంబిస్తే దిగుబడులు పెరిగి రైతులకు అధిక ఆదాయం లభిస్తుందని ఏడీఏ లక్ష్మణ్ నాయక్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ముస్తఫా, ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాసులు, గోట్లూరు రైతు సేవా కేంద్రం సిబ్బంది ఆశా జ్యోతి, గ్రామ రైతులు, వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 'నేతన్న భరోసా' అమలు తేదీని వెంటనే ప్రకటించాలి

- చేనేత జౌళి శాఖ మంత్రి సవితకు ఏపీ చేనేత కార్మిక సంఘం విజ్ఞప్తి
- జూలై 20న ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్నా



**ధర్మవరం, జూలై 15 (మనసులో మాట)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రకటించిన 'నేతన్న భరోసా' పథకాన్ని వెంటనే అమలు చేసి, దానికి సంబంధించిన తేదీని స్పష్టంగా ప్రకటించాలని ఏపీ చేనేత కార్మిక సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం జిల్లా కన్వీనర్ జె.వి. రమణ, జిల్లా నాయకుడు ఎస్.హెచ్. భాష బుధవారం ధర్మవరంలోని చేనేత కార్మిక సంఘం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.వారు మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ప్రతి చేనేత కార్మికుడికి 'నేతన్న భరోసా' పథకం కింద రూ.25 వేల ఆర్థిక సాయం అందజేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా ఇప్పటికీ ఆ పథకం అమలులోకి రాకపోవడం చేనేత కార్మికులను తీవ్ర నిరాశకు గురిచేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం చేనేత కార్మికులు ఆర్థిక ఇబ్బందులు, ఉపాధి సంక్షోభంతో తీవ్ర కష్టాలు ఎదుర్కొంటున్నారని, ఇలాంటి సమయంలో 'నేతన్న భరోసా' అమలైతే వారికి కొంత ఉపశమనం లభిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో చేనేత రంగానికి తగిన నిధులు కేటాయించలేదని, అయితే చేనేత జౌళి శాఖ మంత్రి సవిత త్వరలో పథకాన్ని అమలు చేస్తామని ప్రకటించడం తప్ప, స్పష్టమైన తేదీని వెల్లడించకపోవడం కార్మికులను మభ్యపెట్టడమేనని విమర్శించారు.కనీసం ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా అయినా 'నేతన్న భరోసా' పథకాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ప్రతి చేనేత కుటుంబానికి మూడు సెంట్ల స్థలంతో పాటు వర్క్‌షెడ్ కలిగిన ఇల్లు నిర్మించి ఇవ్వాలని, ఇప్పటికే సొంత స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణం కోసం రూ.6 లక్షల ఆర్థిక సాయం అందించాలని కోరారు.50 సంవత్సరాలు దాటిన చేనేత కార్మికులకు ప్రభుత్వం ఇప్పటివరకు చేనేత పింఛన్లు మంజూరు చేయలేదని విమర్శించిన వారు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని చేనేత అనుబంధ వృత్తుల వారికి కూడా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జూలై 20న ధర్మవరం ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని చేనేత కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ విలేకరుల సమావేశంలో చేనేత కార్మిక సంఘం పట్టణ అధ్యక్షుడు ఖాదర్‌బాషా, కార్యదర్శి గుంపు హరి, సీఐటీయూ నాయకుడు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఇరు పార్టీల సమీక్షంలో ఓటర్లు పరిశీలన



**బాలాయపల్లి (మనుసులో మాట):**

ప్రత్యేక ఓటరు సవరణ (ఎస్ఐఆర్-2026) ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల సహకారం ఇరు పార్టీల సమీక్షంలో ఓటర్లు పరిశీలన మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనువాసులు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఇరు పార్టీల సమీక్షంలో ఓటర్లు పరిశీలన జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటి సర్వే ద్వారా అర్హులైన ప్రతి పౌరుడి పేరును ఓటరు జాబితాలో నమోదు చేయడం, మరణించినవారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయినవారి పేర్లను నిబంధనల ప్రకారం తొలగిం చడం జరుగుతుందన్నారు. ఒకే వ్యక్తి పేర్లు ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదై ఉంటే వాటిని గుర్తించి తొలగించే చర్యలు కూడా చేపడుతున్నామని వివరించారు. ఎన్నిక ల సంఘం లక్ష్యం తప్పుల్లేని, విశ్వసనీయమైన ఓటరు జాబితాను సిద్ధం చేయడమేనని చెప్పారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల వారీగా ఓటరు జాబితాలను పరిశీలించి, అర్హుల పేర్లు నమోదు కాకపోయినా, అనర్హుల పేర్లు కొనసాగుతున్నా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రజలు సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా ఓటరు నమోదు, మార్పులు, తొలగింపులకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, అభ్యంతరాల పరి ష్కారంపై అధికారులకు ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులను వివరించారు. సవరణ ప్రక్రియను ఎలాంటి వివాదాలకు తావు లేకుండా పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. కాగా సర్ కార్యక్రమాన్ని ఈ నెల 24వ తేదీ వరకు పొడిగించినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎండీవో నారాయణ. బీఎల్ఓలు, బిఎల్ ఏల్ ఏలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# అమరావతి చాంపియన్ షిప్ 2026



- అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి
- జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్

**నెల్లూరు, ప్రతినిధి, జూలై 14, మనసులో మాట:**

అమరావతి చాంపియన్షిప్ 2026 క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నెల్లూరు కలెక్టరేట్‌లోని శంకరన్ హాల్‌లో అమరావతి చాంపియన్షిప్ 2026 నిర్వహణపై జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం డీఆర్ఓ విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా డీఆర్ఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న అమరావతి చాంపియన్షిప్ 2026లో జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావడానికి అన్ని శాఖలు సమష్టిగా కృషి చేయాలన్నారు. అండర్ 17, అండర్ 23 బాలురు, బాలికల విభాగాల్లో మొత్తం 12 క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలను అమలు చేయాలని సూచించారు. జూలై 15 నుంచి 25 వరకు నియోజకవర్గ స్థాయి ఎంపిక పోటీలు, జూలై 26 నుంచి ఆగస్టు 10 వరకు జిల్లా స్థాయి అంతర్ నియోజకవర్గ పోటీలు, ఆగస్టు 20 నుంచి 26 వరకు రాష్ట్ర స్థాయి పోటీలు, ఆగస్టు 29న జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు. పోటీల నిర్వహణకు అవసరమైన వేదికలు, మౌలిక వసతులు, తాగునీరు, వైద్య సేవలు, పారిశుద్ధ్యం, భద్రత, రవాణా, ప్రచార కార్యక్రమాలు, వాలంటీర్ల నియామకం తదితర అంశాల్లో సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. ప్రతి శాఖకు అప్పగించిన బాధ్యతలను నిర్దేశిత గడువులో గా పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలోని ప్రతిభావంతులైన క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొనేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని, విద్యా శాఖ, యువజన సేవల శాఖ, క్రీడా శాఖ సంయుక్తంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎం పాండురంగారావు, మున్సిపల్ కార్పొరేషన్ స్వర్ణ అవార్డు స్వర్ణ గ్రామ అధికారి హిమబిందు, డిప్యూటీ సీఈఓ బ్రహ్మయ్య, సెట్వెల్ సీఈవో నాగేశ్వరరావు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శులు రమణయ్య, దేవిక, పోలీసు, వైద్యారోగ్య, విద్య, నెహ్రూ యువ కేంద్రం, ఏపీఎస్ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

# ఐ యం ఎల్ షాపులు పై ప్రత్యేక నిఘా



**వాకాడు మనసులో మాట జూలై 14**

ఐ యం ఎల్ షాపులు పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందన్ని నూతనంగా ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్‌లో సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా భాద్యతలు తీసుకొన్న ఏ.వి.ఎస్. సురేష్‌కుమార్ అన్నారు, అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ. వాకాడు పనిచేస్తున్న ఎక్సైజ్ పి,యు,వి.ఎస్,ప్రసాద్ తిరుపతికి బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో నేను ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టానని తెలిపారు. తన స్టేషన్ పరిధిలోని 17 ఐఎంఎల్ షాపులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి శాంతి భద్రతలు కల్పిస్తానని ప్రకటించారు. వాకాడులో 4, చిట్టమూరులో 5, కోట మండలంలో 7 షాపులతో మొత్తం 17 షాపులు ఉన్నట్లు వివరించారు. సూళ్లూరుపేటలో ఎక్సైజ్ ఎస్ఐగా పని చేసిన అనుభవంతో ఇక్కడ కూడా డ్యూటీ సజావుగా నిర్వహిస్తానని, ఎలాంటి సమస్యలు లేకుండా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# పేదలకు వారం లేబర్ ఇన్సూరెన్స్



- తెల్ల రేషన్ కార్డు వున్న వారు అర్హులు
- ఉద్యోగస్తులు అనర్హులు
- ఏడాదికి రూ 22 లు 5 సంరాలు ఒకేసారి చెల్లించాలి,
- కేవలం రూ 110 మాత్రమే.

**బాలాయపల్లి (మనసులో మాట) :**

పేదలకు లేబర్ ఇన్సూరెన్స్ ఎంతో భరోసాగా ఉంటుంది.18 ఏళ్ళ నుండి 55 ఏళ్ళు ఉన్న స్త్రీ,పురుషులు ఇన్సూరెన్స్ కు అర్హులు. లేబర్ ఇన్సూరెన్స్ కు ఒకసారి రూ110 చెల్లిస్తే 5 సంవత్సరాలు వరకు ఎటువంటి నగదు చెల్లించన క్కర్లేదు.ఒక సంవత్సరానికి రూ 22 అన్నమాట అవగాహన లేక కార్మికులు మాత్రమే వర్తిస్తుందని చాలా మంది అనుకుంటారు.తెల్ల రేషన్ కార్డు కలిగి వున్న ప్రతి కుటుంబం ఈ పథకానికి అర్హులే. ప్రభుత్వ ఉద్యోగులు తప్ప ఎలాంటి కూలీలైన, ఇతరులైన లేబర్ ఇన్సూరెన్స్ కు అర్హులు, రేషన్ కార్డు,ఆధార్ కార్డు జెరాక్స్ జతపరచి.దినితోపాటు చలన జతచేసి లేబర్ కార్యాలయంలో ఇవ్వాలి.

**అధికారులు నిర్లక్ష్యం.... నష్టపోతున్న పేదలు :**

లేబర్ ఇన్సూరెన్స్ అంటే తెలియక గ్రామీణ ప్రాంతంలో ఉన్న వారు నష్టపోతున్నారు. సంబంధి తాధికారులు పట్టించుకోక పేదలకు నష్టం జరుగు తుంది.మండల కేంద్రంలో ఉన్న ప్రధాన కార్యాల యం వద్ద నోటీసు బోర్డులో పూర్తి సమాచారం అందుబాటులో ఉండాలి...మండల పరిషత్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు మాకు ఎందుకులే అనే ధోరణిలో ఉండారు.దింతో పేదలకు పూర్తి అన్యాయం జరుగుతుంది.

**లేబర్ ఇన్సూరెన్స్ ప్రయోజనాలు :**

పాలసీదారుడు సహజ మరణం పొందితే రూ.1,30,000లు ఇన్సూరెన్స్ నగదు వస్తుంది.అలాగే ప్రమాద వశాత్తూ మరణం వల్ల రూ.6,000 00లు వర్తిస్తుంది.ఇక ఒక ఇంట్లో ఇద్దరు ఆడపిల్ల లు వుంటే ఒక్కొక్కరికి వివాహ నజరానాగా రూ 30 వేలు .ప్రసవ కానుకగా రెండు ప్రసవాలకు రూ 30 చొప్పున వచ్చే అవకాశం ఉంది.పాలసీ పొందిన ఏడాది కీ లబ్ధిదారునికి ప్రమాదం జరిగి 50 శాతం వికలాంగులుగా ఉంటే రూ 2.50 లక్షలు,ఇక 100 శాతం ఉంటే రూ 5 లక్షల పరిహారం పొందే అవకాశం ఉంది.మీ మండలంలోని కార్మిక అధికారి(లేబర్ ఆఫీసర్) ఎంపీడీఓ, ఎమ్మార్ ఓ ను సంప్రదించాలి.

# పీలేరులో విషాదం..

## ఆర్టీసీ బస్సు కిందపడి 17 ఏళ్ల యువతి మృతి



- పాత బస్టాండ్ సమీపంలో ఘోర ప్రమాదం.. ఎంసెట్ అర్హత సాధించిన విద్యార్థిని దుర్మరణం

**పీలేరు జూలై 14 మనసులో మాట :**

అన్నమయ్య జిల్లా పీలేరులో మంగళవారం చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. పీలేరు ప్రభుత్వ ఉర్దూ పాఠశాల ఉపాధ్యాయురాలు రహీమున్నీసా కుమార్తె అసిన్ తాజ్ (17) ఆర్టీసీ బస్సు కిందపడి దుర్మరణం పాలైంది. సమాచారం ప్రకారం, పీలేరు-సదుం రహదారిలోని ప్రభుత్వ ఉర్దూ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న తల్లి రహీమున్నీసాను ఇంటికి తీసుకువెళ్లేందుకు అసిన్ తాజ్ అయ్యప్పరెడ్డి కాలనీ నుంచి ద్విచక్ర వాహనంపై పాఠశాల వైపు వెళ్లింది. ఈ క్రమంలో పీలేరు పాత బస్టాండ్ సమీపానికి చేరుకోగానే ప్రమాదవశాత్తు ఆర్టీసీ బస్సు కిందపడింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన ఆమె అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఇటీవల నిర్వహించిన ఎంసెట్ పరీక్షలో అసిన్ తాజ్ అర్హత సాధించి, ఉన్నత విద్యలో ప్రవేశం కోసం సర్టిఫికెట్ల ధృవీకరణ (వెరిఫికేషన్) ప్రక్రియలో ఉండగా ఈ విషాదం చోటుచేసుకోవడం కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, స్థానికులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. చదువులో ప్రతిభ కనబరిచిన కుమార్తెను కోల్పోవడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఘటనా స్థలంలో విషాదఛాయలు అలుముకున్నాయి.సమాచారం అందుకున్న పీలేరు సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ లోకేష్ సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలను పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై విచారణ కొనసాగుతోంది.

# యువకుడి ఆత్మహత్య..



- **ఉరివేసుకుని బలవన్మరణం**

**ఉదయగిరి, జూలై 14 (మనసులో మాట):**

నెల్లూరు జిల్లా ఉదయగిరి పట్టణంలో విషాద ఘటన చోటుచేసుకుంది. ఉదయగిరి పట్టణానికి చెందిన మట్ల మహేష్ (30) అనే యువకుడు తన నివాసంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు గమనించి వెంటనే స్పందించినప్పటికీ అప్పటికే అతడు మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న ఉదయగిరి పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు చేశారు. యువకుడు ఆత్మహత్యకు పాల్పడడానికి గల కారణాల పై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కుటుంబ సభ్యులు, బంధువులు మరియు పరిసర ప్రాంతాల వారిని విచారిస్తూ అన్ని కోణాల్లో కేసును దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనతో ఉదయగిరి పట్టణంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడి కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.

# జానకి మరణం సంగీత లోకానికి తీరని లోటు



- **నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి.**

**బద్వేలు , మనసులో మాట, జూలై14:**

ప్రముఖ సినీ సంగీత గాయిని, గాన కోకిల ఎస్. జానకి మరణం సినీ ప్రపంచానికి తీరని లోటు అని బద్వేల్ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పోరుమామిళ్ల టౌన్ నల్లేరు విశ్వనాథరెడ్డి నివాసంలో ఆమె చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నల్లేరు విశ్వనాథరెడ్డి మీడియాతో మాట్లాడుతూ సినీ ప్రపంచంలో జానకి గొప్ప శక్తిగా వెలుగొందారని, ఆమె తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషలలో పాడిన పాటలు అజరామరంగా నిలిచిపోతాయన్నారు. ముఖ్యంగా తెలుగు గడ్డపై జన్మించిన గాన కోకిల జానకి ప్రజల హృదయాలలో చిరస్మరణీయంగా నిలిచిపోయారని పేర్కొన్నారు. తెలుగు పరిశ్రమతో ఆమెకు మంచి అనుబంధం ఉందని నల్లేరు విశ్వనాథరెడ్డి వెల్లడించారు.

# నాగాలమ్మ ఆలయంలో పవన్ కళ్యాణ్ పేరుపైన హోమం

**పలమనేరు జూలై 14( మనసులో మాట) :**



ఇటీవలే పవన కళ్యాణ్ తన కుడి భుజానికి ముంబాయి కోకిలబెన్ దిరుబాయ్ అంబానీ హాస్పిటల్ లో ఆపరేషన్ చేకున్న విషయం తెలిసిందే ఆయన ఆరోగ్యంగా త్వరగా కోలుకోవాలని ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి జనసేన నాయకుడు పూలచైతన్య మోహన్ ఆధ్వర్యంలో జనసేన అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ పేరు పైన బంగారుపాళ్యంలో ఉన్న నాగులమ్మ వారి ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమం అలాగే అన్నప్రసాద వితరణ చేయడం జరుగుతోంది. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు నాగరాజు మోతుకూరు, వీరమహిళ విభాగం మురాదు, గంగవరం మండల నాయకులు రమేష్, పవన్ నాని, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# బిఎల్ఓ పై దాడి చేయడం హేయమైన చర్య

- **సింగమాల వెంకటేశ్వర్లు.**

**బద్వేలు, మనసులో మాట,జూలై 14:**




మాసాపేట పురపాలక సచివాలయం బూత్ లెవెల్ ఆఫీసర్ మీద దాడి చేయడం హేయమైన చర్య అని వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు సింగమాల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. సోమవారం మాసాపేట బిఎల్ఓ మీద మాసాపేట టిడిపి ఇన్చార్జ్ రవి దాడి చేసి కొట్టడం జరిగింది. బి ఎల్ ఓ మురళి తన యొక్క బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తుంటే రవి వచ్చి అతని మీద దాడి చేయడం హేయమైన చర్య అని వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. వైయస్సార్సిపి ఉద్యోగస్తులకు ఎల్లవేళలా అండగా ఉంటుందని దాడి చేసిన వ్యక్తి మీద కేసు పెట్టి అతని కి శిక్ష పడేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైఎస్ఆర్సిపి కడప పార్టీ ఆఫీసులో వైఎస్ఆర్సిపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి కే బాబు, త్యాగరాజు, సంపత్ కుమార్, కంచుపాటి బాబు తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు జిల్లా మీడియా ఫెడరేషన్ ఆవిర్భావ కమిటీ ఏర్పాటు

- **జూలై 19న ఆవిర్భావ సభ – మీడియా ప్రతినిధులకు ఆహ్వానం**

**నెల్లూరు జిల్లా బ్యూరో, జులై 14(మనసులో మాట ):**




జిల్లాలోని పాత్రికేయుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, వృత్తిపరమైన ఐక్యత లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ (ఏపీఎంఫ్ ) నెల్లూరు జిల్లా ఆవిర్భావ సభ ఈ నెల 19వ తేదీ (ఆదివారం) ఉదయం 10 గంటలకు నెల్లూరులోని రోటరీ క్లబ్, ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని కల్యాణ మండపంలో నిర్వహించనున్నట్లు ఆవిర్భావ కమిటీ కన్వీనర్ ఎం. మల్లిఖార్జున్ తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర స్థాయి నాయకులు, వివిధ జిల్లాల మీడియా ప్రతినిధులు, సీనియర్ జర్నలిస్టులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. సమావేశంలో జిల్లా కమిటీ ఏర్పాటు, మీడియా రంగంలో ఎదురవుతున్న సమస్యలు, పాత్రికేయుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. సమావేశానికి సంబంధించిన మరిన్ని వివరాల కోసం 9966497149, 9912221616, 7893461201 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

మనసులో మాట

## టీడీపీ యువనాయకుడు కొంకుల రవి జన్మదిన వేడుకలు



**బద్వేలు,మనసులోమాట,జూలై14:**

బద్వేలు నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ యువనాయకుడు కొంకుల రవి జన్మదిన వేడుకలు మంగళవారం బద్వేలు లో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు బద్వేలు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి మరియు ఉమ్మడి కడప జిల్లా డీసీసీబీ చైర్మన్ మరియు బద్వేలు నియోజకవర్గ ఇన్చార్జి మంచూరు సూర్యనారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి జన్మదిన కేక్ కట్ చేసి రవి ని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ యువ నాయకులు పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రజా సమస్యలపై పోరాడాలని సూచించారు. కొంకుల రవి రాజకీయంగా మరింత ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని రవి కి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే కఠిన చర్యలు



- **మండల తాసిల్దార్ విజయ్ కుమార్**

**సిద్ధవటం జులై 14 (మనసులో మాట ):**

ప్రభుత్వ రెవెన్యూ భూములు కబ్జా పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకుంటామని కడప జిల్లా సిద్ధవటం మండల తాసిల్దార్ విజయ్ కుమార్ హెచ్చరించారు ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రమైన సిద్ధవటం తాసిల్దార్ కార్యాలయంలో మంగళవారం తాసిల్దార్ మాట్లాడుతూ జ్యోతి రెవిన్యూ సర్వే నెంబర్ 143/1,143/3పొలంలో 4 ఎకరాల 80 సెంట్లు ప్రభుత్వ రెవిన్యూ పొలాన్ని కబ్జా చేసినట్టు మా దృష్టికి ఫిర్యాదులు వచ్చాయని అటువంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకొని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తామని తెలిపారు, సిద్ధవటం మండలంలో ప్రభుత్వ డీకేటీ పొలాలు ఇళ్ల పట్టాలు , ప్రభుత్వ ఆస్తులు కబ్జాకు పాల్పడితే చర్యలు తీసుకుంటామన్నారు

# 40 వ సంవత్సరం నుండి 60 వ సంవత్సరం వరకు ఆరోగ్యం విషయంలో చాల జాగ్రత్తగా ఉండాలి

- **డాక్టర్ ఆర్ .శ్రీనివాస్ సలహాలు**

**బద్వేలు, మనసులో మాట, జూలై 14:**



40 దాటేక మన జీర్ణ వ్యవస్థ కొంచెం మందగిస్తుంది దానివలన సరైన అరుగుదల లేకపోవడంతో గ్యాస్, మలబద్ధకం, జీర్ణ వ్యవస్థకు సంబంధించిన రోగాలు వస్తాయి. అంతేకాకుండా వయస్సు పెరిగే కొద్ది కంటి సమస్యలు బిపి షుగర్ కీళ్ల నొప్పులు నడుమ వెన్ను పూస బాధలు ఇలా రక రకాల రోగాలు మనల్ని వేదిస్తాయి ఈ సమయంలోనే మనం ధైర్యంగా ఉండాలి లేదంటే వయస్సుతో పాటు ఈ బాధలు మన శరీరాన్ని మనస్సు ను ఇంకా కృంగదిస్తాయి. ఒకప్పుడు కొన్ని వ్యాధులు బీపీ సుగర్ గుండె నొప్పి ఆస్తమా ఇలాంటి కొన్ని వ్యాధులు వంశపారంపర్యంగా వచ్చేవి కానీ ఇప్పుడు మారిన జీవన శైలి అలవాట్లు వల్ల మనం ఎంత జాగ్రత్తగా వున్నా ఏదో ఒక జబ్బు వచ్చేస్తుంది. మనకు వృధ్యాపం వచ్చేసరికి మనం ఎన్ని మందులు వాడినా ఏదో ఒక రోగంతో మంచం ఎక్కడం ఎలాగూ తప్పదు. అంతవరకు మనం ఆరోగ్యంగా ఎలా ఉండాలో ఎలా కాపాడుకోవాలో చెపుతాను. మీ రోజువారి దినచర్య లో ఉదయాన్నే లేవడం అలవాటు చేసుకోవాలి ఉదయం లేచిన వెంటనే ఒక లీటర్ నీళ్లు తప్పని సరిగా తాగాలి. తేలికపాటి వ్యాయమాలు వాకింగ్ చెయ్యాలి టి కాపీలు తగ్గించి రాగి జావా తాగండి. మీ భోజనంలో పీచు పదార్థాలు ఎక్కువగా ఉండేవి తినండి భోజనంలో పెరుగు తీసుకోకుండా ఎక్కువగా మజ్జిగ తీసుకోవలెను ఈ వయస్సులో అరుగుదల తక్కువగా ఉంటుంది కనుక నాన్ వేజ్ తగ్గించండి రాత్రుళ్ళు తొందరగా భోజనం ముగించండి. రాత్రి పూట తేలికగా జీర్ణం అయ్యే ఆహారం లిమిట్ గా తినండి.తిన్నా వెంటనే పడుకోకుండా ఓ అరగంటపాటు అటు ఇటు తిరగండి ఆయా కాలంలో దొరికే ఫ్రూట్స్ తినండి ఆరోగ్యానికి మంచిది. మనస్సు ఎప్పుడూ ఉల్లాసంగా ఉత్సాహంగా ఉంచుకోవాలి బాధలు బెంగలు ఏవేవో మీకు ఉన్న సమస్యలు కోసం ఆలోచిస్తూ మనసు పాడు చేసుకోవద్దు.మీ మనస్సు బాగుంటేనే మీ ఆరోగ్యం బాగుంటుంది అని గ్రహించాలి. మీకు ఏదైనా చెడు వ్యసనాలు ఉంటే సిగరెట్, మందు, ఇలాంటివి మానేస్తే మంచిది చాలా జబ్బులు వీటి వల్లే వస్తాయి మీరు ఎక్కువ కాలం బ్రతకాలి అనుకుంటే వీటి జోలికి మాత్రం అస్సలు వెళ్లకూడదు. కనీసం అరునెలలకు ఒకసారైనా బీపీ సుగర్, గుండె చెక్ చేయించుకోవాలి. అంతకు ముందే మీకేమైనా సమస్యలు ఉంటే వాటికి సంబంధించిన మందులు క్రమం తప్పకుండా వాడుతూ ఉండాలి. ఇవన్నీ మీరు జీవితాంతం ***పాటిస్తే ఏ రోగం మన దగ్గరకు రాదు*** బ్రతికినంతకాలం సంతోషంగా హాయిగా గడిపేయగలము అని డాక్టర్ ఆర్ శ్రీనివాస్ తెలియజేశారు.

# ఎన్జీవో స్థలాల అక్రమాల్లో రెవెన్యూ అధికారుల పాత్రపై దర్యాప్తు

- **యస్.చంద్రశేఖర్- సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యులు.**

**బద్వేలు , మనసులో మాట , జూలై 14:**





1997, 1982 కాలంలో బద్వేలు ప్రాంతంలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఇచ్చిన 600కు పైగా ఐదు సెంట్లు 8 సెంట్లు ఎన్జీవో స్థలాలు మరియు రెండు ఎకరాల పైబడి ఉన్న పబ్లిక్ పర్పస్ స్థలాలలోజరిగిన అక్రమాలు, ఆక్రమణలపై ఉద్యోగుల ఎస్ ఆర్ ప్రకారం విచారణ చేసి నకిలీ పట్టాల కేసులో ఇచ్చిన వాంగ్మూలంలో వెల్లడించిన ప్రకారం ఆయా స్థలాలు ఆక్రమించి లబ్ధి పొందిన వారిపై కేసులు నమోదు చేసి నిజమైన లబ్ధిదారులు న్యాయం చేయాలని, ఆక్రమణలో ఉన్న పబ్లిక్ పర్పస్ స్థలాలను స్వాధీనం చేసుకుని కంచి వేసి ప్రభుత్వ మరియు ప్రజా అవసరాలకు వినియోగించాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యులు ఎస్ చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం స్థానిక బద్వేలు పట్టణంలోని భగత్ సింగ్ నగర్ లో వారి పార్టీ కార్యాలయం నందు పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, బద్వేల్ పట్టణంలోని అత్యంత విలువైన ప్రాంతమైన ఎన్జీవో ప్లాట్లలో వందల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని, ఇందులో కొంతమంది బడానేతల హస్తం, రెవెన్యూ అధికారుల చేతివాటం స్పష్టంగా కనిపిస్తున్నదని ఆయన తెలియజేశారు. 1997 వ సంవత్సరంలో సర్వేనెంబర్ 953, 955 లో 200 ఐదు సెంట్ల ప్లాట్లు, 1982లో సర్వేనెంబర్ 940,941,952,953,955,956,963,965,966 లలో 343 ఎనిమిది సెంట్ల ప్లాట్లు ప్రభుత్వ ఉద్యోగులకు మంజూరు చేశారని, ఈ సర్వే నెంబర్లు అన్నింటికీ కలిపి రెండు ఎకరాల పైబడి భవిష్యత్తు అవసరాల కోసం పబ్లిక్ పర్పస్ స్థలాలు కేటాయించారని ఆయన తెలిపారు. ఈ 600 మంది పైబడి ఉద్యోగులలో 200 మందికి పైగా తమ సొంత జిల్లాలకు బదిలీపై వెళ్లారని వారిలో కొంతమంది మరణించారని, వీటిని అవకాశంగా తీసుకున్న కొంతమంది బడా నేతలు రెవిన్యూ రికార్డులలో ఉన్న పేర్ల ప్రకారం నకిలీ పట్టాలు, నకిలీ డాక్యుమెంట్ సృష్టించి ఒక్కో ప్లాట్ ను 30 లక్షల నుండి 50 లక్షల వరకు అమ్మకాలు చేసి వందల కోట్ల రూపాయలు లబ్ధి పొంది నిజమైన లబ్ధిదారులకు మోసం చేశారని వారు ఆరోపించారు. అలాగే మొత్తం సర్వే నెంబర్లలో రెండు ఎకరాల పైబడి ఉద్యోగుల కుటుంబాల భవిష్యత్తు అవసరాల కోసం కేటాయించగా వాటిని సైతం ఆక్రమించి పెద్దపెద్ద భవనాలు గెస్ట్ హౌస్ లు నిర్మించుకొని విలాసవంతమైన జీవితాలు గడుపుతున్నారని ఆయన ఆరోపించారు. గతంలో ఇక్కడ పనిచేసిన రెవెన్యూ అధికారులు ఈ నాయకులకు వత్తాసు పలుకుతూ డూడూ బసవన్నల మాదిరి తల ఊపుతూ వారి మామూల మత్తులో ఉంటూ వారు చెప్పిందే వేదంగా పాటిస్తూ ఇష్టం వచ్చినట్లు జీనైన్, ఎండార్స్మెంట్, పొజిషన్ సర్టిఫికెట్లు ఇస్తూ స్వామి భక్తిని చాటుకుంటూ లబ్ధిదారులు వచ్చినా రెవెన్యూ సిబ్బంది మధ్యవర్తిత్వం వహిస్తూ పంచాయతీలు చేసి లబ్ధిదారులను బెదిరించిన సంఘటనలు అనేకం ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి రెవిన్యూ అధికారులు ఆయా సంవత్సరాలలో ఉన్న సర్వీస్ రికార్డుల ప్రకారం లబ్ధిదారులను, వారు లేకపోతే వారి కుటుంబ సభ్యులను పిలిపించి పూర్తిస్థాయి విచారణ జరిపించి వారికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే నకిలీ పట్టాల కేసులో ఇచ్చిన వాంగ్మూలం ప్రకారం నకిలీ పట్టాలు పొందిన వారిపై తక్షణమే ఆయా పట్టాలను రద్దుచేసి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. రెండు ఎకరాల పైబడి ఉన్న పబ్లిక్ పర్పస్ స్థలాలను ఆక్రమించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి ఆయా స్థలాలలో హెచ్చరిక బోర్డులు వేసి కంచెలు వేసి ప్రభుత్వ మరియు ప్రజా భవిష్యత్తు అవసరాల కోసం వినియోగించాలని వారు కోరారు. ఎన్జీవో కాలనీలతో పాటు మడకలవారిపల్లి గ్రామాపొలంలో సుమారు 45 లే ఔట్లలో విస్తారమైన రోడ్లను సైతం ఆక్రమించారని వాటిని సైతం స్వాధీనం చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కే జకరయ్య నియోజకవర్గ పార్టీ నాయకులు కే బాబు రామరాజు విజయరావు నారాయణ జయరామరాజు రేనాటి శీను యువజన సంఘం నాయకులు ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# పొలం గట్టు నుంచి... అమ్మవారి సన్నిధి వరకు!



వేమూరి ముసలయ్య దేవస్థాన ప్రధాన ధర్మకర్త



నూతనంగా 13 కోట్ల రూపాయలతో నిర్మాణం చేపట్టనున్న వెంగమాంబ దేవస్థానం చిత్రపటం



వేమూరి ముసలయ్య కుటుంబం



పురాతన కాలం నాటి శ్రీ వెంగమాంబ దేవస్థానం

- **మట్టిలో కష్టాన్ని నేర్చుకున్నాడు... పరాయి నేలలో భవిష్యత్తును నిర్మించుకున్నాడు... ఎదిగినా పుట్టిన ఊరును మరువలేదు... చివరకు శ్రీ వెంగమాంబ సేవలో ధర్మకర్తగా నిలిచాడు... ఇదీ వేమూరి ముసలయ్య జీవనయానం**

**దుత్తలూరు జూలై 14 (మనసులో మాట):**

కొన్ని జీవితాలు పుస్తకాల్లో రాయబడవు... కాలమే వాటిని ఒక్కో అధ్యాయంగా రాస్తుంది.

కొన్ని విజయాలు ఒక్కరోజులో రావు... వాటి వెనుక ఎన్నో ఏళ్ల చెమట ఉంటుంది.

కొంతమంది ఎంత దూరం వెళ్లినా... వారి మనసు మాత్రం పుట్టిన ఊరి మట్టిలోనే ఉంటుంది.

వేమూరి ముసలయ్య జీవితం కూడా అలాంటి కథే..!

నెల్లూరు జిల్లా దుత్తలూరు మండలం నర్రవాడ గ్రామపంచాయతీ పరిధిలోని చిన్న పల్లె వడ్డీపాలెం. ఆ ఊరి పొలాల్లో తండ్రి వెనుక నడిచిన ఓ బాలుడు... చేతికి మట్టి అంటినా బాధపడలేదు. ఎండ మండినా వెనుదిరగలేదు. పశువుల మధ్య, పంట పొలాల మధ్య పెరిగాడు. కష్టమే జీవితం అని చిన్న వయసులోనే తెలుసుకున్నాడు. ఆ బాలుడే...నేడు శతాబ్దాల చరిత్ర కలిగిన శ్రీ వెంగమాంబ అమ్మవారి దేవస్థానం ప్రధాన ధర్మకర్తగా సేవలందిస్తున్న వేమూరి ముసలయ్య.

ఆ ఇంట్లో సంపద కంటే... సంస్కారమే ఎక్కువ

వేమూరి గురవయ్య-చిన్నక్క దంపతుల ఇంట్లో 1966 సెప్టెంబర్ 15న ముసలయ్య జన్మించారు. ముగ్గురు సంతానంలో ఆయన మూడో కుమారుడు. పెద్ద కుమారుడు వెంగయ్య, రెండో సంతానం వెంగమ్మ.

ఆ రోజుల్లో గ్రామీణ జీవితం అంటే నేటిలా సౌకర్యాలు కాదు. వ్యవసాయమే జీవితం. పశువులే కుటుంబ సంపద.

వర్షం పడితే ఆనందం... పంట పండితే పండుగ.

గురవయ్య-చిన్నక్క కుటుంబానికి ఆవులు, ఎద్దులు, గొర్రెలు, గేదెలు ఉండేవి. వ్యవసాయపరంగా స్థిరమైన కుటుంబమే అయినా... పిల్లలకు మాత్రం కష్టం విలువ తెలిసేలా పెంచారు.

ముసలయ్య కూడా చదువు ముగిసిన వెంటనే ఇంటికి వచ్చి తండ్రితో కలిసి పొలం పనుల్లో పాలుపంచుకునేవాడు. మట్టిలో నడిచిన ఆ పాదాలే...ఒకరోజు తనను జీవితంలో ఎంతో దూరం తీసుకెళ్తాయని బహుశా అప్పట్లో ఆయనకూ తెలియకపోవచ్చు.

ఒక చేతిలో పుస్తకం... మరో చేతిలో వ్యవసాయ పని

చదువు అంటే ఇష్టం. కుటుంబం అంటే బాధ్యత.

రెండింటినీ సమన్వయం చేసుకుంటూ ముసలయ్య ముందుకు సాగారు. 1982లో పదో తరగతి పూర్తి చేశారు. 1984లో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులయ్యారు.

చదువు పూర్తయింది.

ఇక జీవితం ముందు ఒక ప్రశ్నను ఉంచింది...

"ఇక్కడే ఉండిపోతావా...? లేక నీ భవిష్యత్తును నువ్వే నిర్మించుకుంటావా...?"

ముసలయ్య రెండో దారిని ఎంచుకున్నారు.

పుట్టిన ఊరిని వదిలాడు... కానీ ఊరిపై ప్రేమను కాదు

ఉపాధి కోసం అప్పటి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మంచిర్యాల పట్టణం వెళ్లారు.

కొత్త ప్రాంతం...

తెలియని మనుషులు...

కొత్త వ్యాపారం...

కానీ వెంట తీసుకెళ్లింది మాత్రం చిన్ననాటి నుంచి నేర్చుకున్న కష్టపడే గుణం.

మంచిర్యాలలో ఇటుక బట్టీల వ్యాపారాన్ని ప్రారంభించారు. మండే ఎండల్లో ఇటుకల మధ్య గడిచిన రోజులు... వ్యాపారంలో ఎదురైన ఒడిదుడుకులు... ప్రతి రూపాయి వెనుక ఉన్న శ్రమ... ఇవన్నీ ఆయన జీవితాన్ని మరింత దృఢంగా తీర్చిదిద్దాయి.

ఐదేళ్లపాటు మంచిర్యాలలో వ్యాపారం సాగించిన అనంతరం కరీంనగర్ జిల్లాలో స్థిరపడ్డారు. 2007 వరకు ఇటుక బట్టీల వ్యాపారాన్ని కొనసాగించారు.

వడ్డీపాలెం పొలాల్లో మొదలైన కష్టం... తెలంగాణలో ఆయన భవిష్యత్తుకు పునాది వేసింది.

జీవితంలోకి అడుగుపెట్టిన శ్రీకళ

కష్టాల ప్రయాణంలో కుటుంబ జీవితం కొత్త వెలుగును తీసుకొచ్చింది.

1992 ఆగస్టు 19న కావలి పట్టణానికి చెందిన శ్రీకళతో ముసలయ్య వివాహం జరిగింది.

ఆమె రాకతో ఆయన జీవిత ప్రయాణానికి కొత్త తోడు లభించింది. వ్యాపార బాధ్యతలు... కుటుంబ బాధ్యతలు... పిల్లల భవిష్యత్తు... అన్నింటినీ సమన్వయం చేసుకుంటూ దంపతులు ముందుకు సాగారు. వారికి ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు వెంగళరావు హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా స్థిరపడగా, చిన్న కుమారుడు వినయ్ చౌదరి అమెరికాలోని అట్లాంటాలో సాఫ్ట్‌వేర్ రంగంలో తన భవిష్యత్తును నిర్మించుకున్నారు.

ఒకప్పుడు వడ్డీపాలెం పొలాల్లో తండ్రి వెంట నడిచిన ముసలయ్య...

తన పిల్లలను ప్రపంచం నలుమూలలా ఎదిగే స్థాయికి తీసుకెళ్లారు.

తండ్రి ఇచ్చిన కష్టం విలువను తాను నేర్చుకున్నాడు...

తన పిల్లలకు విద్య విలువను అందించాడు.

**హైదరాబాద్‌లో జీవితం... గుండెల్లో మాత్రం వడ్డీపాలెమే**

2007 తర్వాత ముసలయ్య హైదరాబాద్‌లో బిల్డింగ్ మెటీరియల్ సరఫరా రంగంలో స్థిరపడ్డారు.

జీవితం మారింది.

ప్రాంతాలు మారాయి.

వ్యాపారం మారింది.

కానీ పుట్టిన ఊరిపై ప్రేమ మాత్రం మారలేదు.

స్వగ్రామానికి వచ్చిన ప్రతిసారీ ఏదో ఒక మంచి పని చేయాలనే తపన ఆయనలో ఉండేది. అన్నదానాలు నిర్వహించడం... అవసరంలో ఉన్నవారికి చేయూతనివ్వడం... శ్రీ వెంగమాంబకు సంబంధించిన దేవరింటి నిర్మాణాలకు ఆర్థిక సహాయం అందించడం... తనకున్న దాంట్లో పదిమందికి పంచడం ఆయనకు అలవాటైంది.

కొంతమంది సంపాదిస్తారు...

మరికొందరు ఆ సంపాదనలో ఇతరులకూ చోటిస్తారు.

ముసలయ్య రెండో కోవకు చెందిన వ్యక్తి.

తరతరాల బంధం... వెంగమాంబతో అనుబంధం

నర్రవాడ శ్రీ వెంగమాంబ అమ్మవారి ఆరాధనతో పచ్చవ, తుమ్మల, వేమూరి వంశాలకు తరతరాల అనుబంధం ఉందని స్థానిక చరిత్ర, సంప్రదాయం చెబుతున్నాయి.

సుమారు 500 సంవత్సరాలుగా ఈ వంశస్థులు అమ్మవారి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములవుతూ వచ్చారని పెద్దలు పేర్కొంటారు.

ఒకప్పుడు 15½ భాగాల సంప్రదాయ వ్యవస్థ ప్రకారం దేవరిల్లు, పేరంటాలు, పుట్టినిల్లు వంటి కార్యక్రమాలను వంశస్థులు తమ సొంత ఖర్చులతో నిర్వహించేవారు.

కాలం మారింది.

తరాలు మారాయి.

ఆలయ రూపురేఖలు మారాయి.

కానీ అమ్మవారిపై భక్తి మాత్రం తరతరాలుగా కొనసాగింది.

అదే భక్తి వారసత్వం ఇప్పుడు వేమూరి ముసలయ్య భుజాలపై ఒక గొప్ప బాధ్యతగా నిలిచింది.

అది పదవి కాదు... పూర్వీకుల సేవకు కొనసాగింపు

2026 ఏప్రిల్ 1న వేమూరి ముసలయ్యను శ్రీ వెంగమాంబ దేవస్థానం ధర్మకర్తగా ప్రకటించారు. జూన్ 5న ఆయన బాధ్యతలు స్వీకరించారు.

ఆ క్షణం ఆయనకు కేవలం ఒక పదవి లభించిన సందర్భం కాదు.

తన పూర్వీకులు సేవించిన అమ్మవారి సన్నిధిలో... అదే సేవా పరంపరను కొనసాగించే అవకాశం లభించిన అపూర్వ ఘట్టం.

ఒకప్పుడు అమ్మవారి దేవరిళ్ల నిర్మాణాలకు తనవంతు సహాయం చేసిన వ్యక్తి...

ఇప్పుడు అదే అమ్మవారి దేవస్థానం అభివృద్ధికి నాయకత్వం వహించే స్థానంలో నిలిచారు.

కాలం తిరిగింది...

సేవకు బాధ్యత తోడైంది...

భక్తికి అవకాశం దక్కింది.

బాధ్యతలు చేపట్టిన వేళ... భక్తుల కానుకల జల్లు

ముసలయ్య ధర్మకర్తగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం నిర్వహించిన ఐదు రోజుల బ్రహ్మోత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారని ఆలయ వర్గాలు పేర్కొన్నాయి.

అమ్మవారి దర్శనం కోసం భక్తజనం పోటెత్తింది. కానుకలు వెల్లువెత్తాయి. ఆలయ ఆదాయం విశేషంగా నమోదైనట్లు ఎగ్జిక్యూటివ్ అధికారి ఆలా శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు.

ఇది అమ్మవారి అనుగ్రహమో... కాలం కలిసి వచ్చిన శుభసంకేతమో...

ముసలయ్య బాధ్యతలు చేపట్టిన సమయంలో నర్రవాడలో కనిపించిన ఆధ్యాత్మిక సందడి ఆయన జీవితంలో మరపురాని ఘట్టంగా నిలిచింది.

ఇప్పుడు ఆయన ముందున్నది... రూ.13 కోట్ల మహా బాధ్యత

శ్రీ వెంగమాంబ దేవస్థానం చరిత్రలో మరో సువర్ణ అధ్యాయానికి రంగం సిద్ధమవుతోంది.

రూ.13 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఆలయ నిర్మాణానికి 2026 జూలై 23న శంకుస్థాపన జరగనుంది.

శతాబ్దాల విశ్వాసానికి...

తరతరాల భక్తికి...

భవిష్యత్ తరాలకు...

ఒక అద్భుతమైన ఆలయాన్ని అందించాలనే మహత్తర సంకల్పం ముందుంది.

ఆ బాధ్యత ఇప్పుడు ముసలయ్య భుజాలపై ఉంది.

'నాపై ఉంచిన నమ్మకమే నా బాధ్యత'

ఇంతటి చారిత్రక దేవస్థానానికి ధర్మకర్తగా సేవ చేసే అవకాశం రావడాన్ని అమ్మవారి అనుగ్రహంగా భావిస్తున్నానని ముసలయ్య చెబుతున్నారు.

"నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను. ఆలయ అభివృద్ధికి నా వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తాను. వంశస్థులు, భక్తులు, అధికారులు, దాతలు అందరూ సహకరించాలి. అందరి సహకారంతో అమ్మవారి ఆలయాన్ని మరింత వైభవంగా తీర్చిదిద్దాలి" అన్నది ఆయన ఆకాంక్ష.

మట్టిని మరువని మనిషి...

జీవితంలో మనిషి ఎంత సంపాదించాడన్నది ఒక లెక్క...

కానీ ఎంతమంది మనసుల్లో స్థానం సంపాదించాడన్నది మరో లెక్క.

వడ్డీపాలెంలో జన్మించిన ముసలయ్య...

పొలం గట్టుపై నడిచాడు.

తండ్రితో కలిసి చెమటోడ్చాడు.

చదువుకున్నాడు.

ఉపాధి కోసం ఊరు దాటాడు.

ఇటుక బట్టీల్లో కష్టపడ్డాడు.

వ్యాపారంలో నిలదొక్కుకున్నాడు.

కుటుంబాన్ని ఉన్నత స్థితికి తీసుకెళ్లాడు.

కానీ...

తాను నడిచిన పల్లె దారిని మరువలేదు.

తనను పెంచిన మట్టిని మరువలేదు.

తన వంశం ఆరాధించిన అమ్మవారిని మరువలేదు.

అందుకే కావచ్చు...

ఒకప్పుడు అమ్మవారి ముందు భక్తుడిగా నిలిచిన ముసలయ్యను...

కాలం నేడు అదే అమ్మవారి సేవకు ధర్మకర్తగా నిలబెట్టింది.

పొలం గట్టుపై మొదలైన అడుగులు...

పరాయి నేలపై కష్టంతో ఎదిగిన జీవితం...

సేవతో సంపాదించిన అభిమానం...

చివరకు అమ్మవారి సన్నిధిలో దక్కిన మహా బాధ్యత...

ఇదీ... వేమూరి ముసలయ్య జీవితం.

ఇది కేవలం ఒక వ్యక్తి విజయగాథ కాదు...